

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22 సెప్టెంబర్ 2024 12 పేజీలు


## గర్భిణీ మహిళలకు సంపూర్ణ
# వైద్య సేవలను అందించాలి
## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రతి పి.హెచ్.సి పరిధిలో 100% గర్భిణీ స్త్రీల నమోదు పూర్తి చేయాలి
- 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలు పరీక్షల తరలింపు
- జ్వరాలు అధికంగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఉన్న ప్రతి గర్భిణి మహిళకు సంపూర్ణమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో సమర్థవంతంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)



# చదువుతోపాటు ఆటల్లో రాణించాలి

-ఎస్జీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-వీర్నపల్లిలో పలు ప్రభుత్వ విద్యాలయాల ఆకస్మిక తనిఖీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వీర్నపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, సామాగ్రి, స్కూల్ ఆవరణ పరిశీలించారు. అలాగే మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో భోజనం గది, కిచెన్, ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఈ రోజు మెనూలో ఏ ఆహార పదార్థాలు పెట్టారో అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ బిల్డింగ్ పైకి ఎక్కి చూశారు. బిల్డింగ్ పైకి ఎక్కి ద్వారానికి తాళం వేయాలని, అవసరం ఉన్న చోట గ్రిల్స్ పెట్టించాలని, విద్యాలయం ఆవరణ, వీధిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని (మిగతా 2లో)



## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామకం
### -చైర్మన్‌గా ఈర్ల స్వరూప

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామక ఉత్తర్వులు జారీచేశారు. చైర్మన్ గా ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ గా కూర మల్లా రెడ్డి సభ్యులు గా సోమ చంద్రయ్య (రాగినేడు), మాదగోని శ్రీనివాస్ (గుర్రాంపల్లి), కొలిపాక కనకయ్య (కనగర్తి), వేగోళపు పెద్ద రాజేశం (తుర్కల మద్దికుంట), పిట్టల కొమురయ్య (పిట్టల ఎల్లయ్యపల్లి/ కనగర్తి), గౌసేమియా (అందు గులపల్లి) , గోపతి సదానందం (ఓదెల), కొల్లూరి రాంచంద్రం (కొలనూరు), తిప్పరపు ప్రభాకర్ (గూడెం), సరోత్తం రెడ్డి (పెద్ద బొంకూర్), ఎడ్ల మహేందర్ (పెద్దపల్లి)లు నియమకమయ్యారు.

## విద్యార్థి దశ నుండే ట్రాఫిక్
# నియమాలపై అవగాహన ఉండాలి
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

2లో





# పాలి వాళ్లే ప్రాణం తీశారు

- పది గుంటల భూమి కోసమే తగాదా
- నిందితుల్లో ఒకరి అరెస్టు, పరారీలో ఇద్దరు
- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ వెల్లడి



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పది గుంటల భూమి కోసం పాలి కుటుంబాల మధ్య తగాదా మొదలైంది. ఇరు వురి మధ్య భూ వివాదాలు హత్యకు దారి తీశాయి. భూముల విషయంలో తనకు అడ్డువస్తున్నాడని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం ముగ్గురు సోదరులు కలిసి విశ్రాంత రైల్వే ఉద్యోగిని హత్య చేశారు. నిందితుల్లో ఒకరిని పెద్దపల్లి పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించారు.

పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో శనివారం విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తెలిపిన వివ రాలు (మిగతా 2లో)


సూర్య దినపత్రికకు
18వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



సందబోయిన రాకేష్
వావిలాలపల్లి, కరీంనగర్
సెల్ నం. 91825 52354



ప్రథమ వర్ధంతి



శ్రీ కీ॥శే॥ కనపర్తి అంజని గారు
జననం : 01-02-1959 - మరణం : 10-10-2023

స్వస్తి శ్రీ క్రోధి నామ సం॥ భాద్రపద మాసం పంచమి ॥ తేది : 22-09-2024
ఆదివారం రోజున సమయం ఉ॥12:30 ని॥లకు
శ్రీ కీ॥శే॥ కనపర్తి అంజని గారు
ప్రథమ వర్ధంతి జరుపబడును
కావున తామెల్లరు విచ్చేసి వారి ఆత్మకుశాంతి చేకూర్చగలరని కోరుచున్నాము

ఇట్లు
బంధు మిత్రులు మరియు కుటుంబ సభ్యులు

కార్యస్థలం:
మా స్వ గృహమున
అయ్యప్ప గుడి ప్రక్కన,తిప్పాపుర్,వేములవాడ
రాజన్నసిరిసిల్ల జిల్లా.
సెల్ : 7702808787,9985918787

# గర్భిణీ మహిళలకు సంపూర్ణ వైద్య సేవలను అందించాలి

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీల నమోదు తక్కువగా ఉందని, వారు పరిశీలించుకుని ప్రతి గర్భిణీ స్త్రీ 100% రిజిస్టర్ అయ్యేలా చూడాలని, గర్భిణీ స్త్రీలు నమోదు కొరకు ఎల్.ఎం.పి లిస్ట్, నవ దంపతుల లిస్ట్ ప్రిపేర్ చేసి వారిని ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు.గర్భిణీ మహిళల జాబితా ప్రతి సూపర్వైజర్ వద్ద ఉండాలని, గర్భిణీ స్త్రీలను సూపర్ వైజర్ మానిటరింగ్ చేయాలని, బర్త్ ప్లాన్ రూపొందించుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, కనీసం 80 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 102 వాహనాలను ఉపయోగించుకొని గర్భిణీ స్త్రీలను పరీక్షలకు పంపాలని, ఏ రోజు ఏ గర్భిణీ మహిళలను పరీక్షలకు తీసుకు రావాలో జాబితా తయారు చేసుకోవాలని, ఆ జాబితా ప్రకారం గర్భిణీ స్త్రీలకు తగు పరీక్షలు నిర్వహించుటకు మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం నందు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఎం.ఎల్.హెచ్.పి, హై రిస్క్ గర్భిణి కేసులను నెల ముందుగానే ఫాలో అప్ చేస్తూ అవసరమైన సమయంలో వెంటనే 108 వాహనంలో మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి తరలించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన వారికి ప్రత్యేక ఏసీ రూములు (రూసుము చెల్లించే) ఉన్నాయని, అవసరమైన వారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.విధి నిర్వహణలో సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఫీల్డ్ యందు డ్యూటీ సమయం ముగిసే వరకు ఉండాలని, సీనియర్ సూపర్వైజర్లు కూడా మెడికల్ అధికారి సూచనలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రం నందు అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక రూపొందించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఫీవర్ సర్వేలో ఎక్కువ జ్వరాలు నమోదైన గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి సహకారంతో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వైరల్ జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉండాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియామాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు.శనివారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేజ్ -2 అవగాహన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై ట్రాఫిక్ నియమాలు,సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, వాహనాల చట్టాలు,రోడ్ భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుండే వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండలానే ఉద్దేశ్యంతో గత సంవత్సరం జిల్లాలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేరుతో అవగాహన కల్పించామన్నారు. ప్రస్తుతం మరోసారి రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేజ్ -2 పేరుతో జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్,సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, వాహనాల చట్టాలు,రోడ్ భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉంటే రానున్న రోజుల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని,ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. విద్యార్థులు రోడ్డుపై జరిగే ప్రమాదాలను తల్లి దండ్రులకి, ప్రజలకు తెలియచేసి,వారిలో అవగాహన పెంపొందించాలన్నారు.ప్రతి వ్యక్తి రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించే విధంగా తల్లిదండ్రులకు ట్రాఫిక్ నియమాలు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఎన్జీవో ఒఝా, పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలి వాళ్లే ప్రాణం తీశారు..

(మొదటి పేజి తరువాయి)

వెల్లడించారు. మండలంలోని కొత్తపల్లిలో ఈ నెల 19 న విశ్రాంత రైల్వే ఉద్యోగి కలవేన రాజేశం(60) హత్యకు గురయ్యాడు. మృతుని కుమారుడు సాయి కృష్ణ పిర్యాదు మేరకు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మన్ రావు కేసు నమోదు చేయగా సీఐ ప్రవీణ్ కుమార్ కేసు దర్యాప్తు చేశారు. పోలీసుల విచారణలో కొత్తపల్లి గ్రామానికి చెందిన మృతుని పాలి కుటుంబానికి చెందిన విశ్రాంత సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి కలవేన లక్ష్మయ్య, అతని సోదరులు కలవేన రాజయ్య, కలవేన మల్లయ్య కలసి హత్య చేశారని నిర్ధారించారు. నిందితుడు లక్ష్మయ్య ప్రస్తుతం తన భార్య, కూతురు, ఇద్దరు కొడుకులతో కలిసి మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం తీగల్ పహాడ్ లో ఉంటున్నారు. ఇతనికి ఇద్దరు తమ్ముళ్ళు కలవేన రాజయ్య, మల్లయ్య కొత్తపల్లి గ్రామంలోనే ఉంటూ వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. నిందితులు ముగ్గురికి కొత్తపల్లిలో పలు సర్వే నెంబర్లలో వ్యవసాయ భూములు ఉన్నాయి. వీరికి పాలివారైన మృతుడు కలవేన రాజేశంకు వీరి పక్కనే వ్యవసాయ భూములు ఇల్లు ఉన్నాయి. గత 15 సంవత్సరాల నుండి వీరికి వ్యవసాయ భూములు, ఇంటి దగ్గర భూముల సరిహద్దుల విషయంలో వివాదాలు తలెత్తాయి. చాలాసార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగి కోర్టులో కూడా కేసులు ఉండి వివాదాలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో కలవెన లక్ష్మయ్య తన ఇద్దరు తమ్ముళ్ళు రాజేశంపై కక్ష పెంచుకున్నారు. భూ వివాదాలు వారికి అనుకూలంగా మార్చుకోవడం కోసం, కేసుల నుండి ఉపశమనం పొందాలని రాజేశం అడ్డు లేకుండా చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. లక్ష్మయ్య తన తల్లికి మందులు తీసుకొద్దామని కొత్తపల్లికి రాగా అదే రోజు మృతుడైన రాజేశం తనతో వివాదమున్న కలవేన రాజయ్య భూమి దగ్గర కొలిపిస్తున్నాడని సమాచారం తెలుసుకొని ఇదే అదునుగా నిందితులు భావించారు. రాజేశం తన భూమికి దగ్గరలో ఉన్న రోడ్డుపైన మోటార్ సైకిల్ పార్కింగ్ చేసి తన పొలం పనులు చూసుకొని తిరిగి వస్తుండగా నిందితులు ముగ్గురు అన్నదమ్ములు మాటు వేసి పథకం ప్రకారం రాజేశంతో వాగ్వివాదానికి దిగారు. రాజయ్య ఇతరులు ఎవరైనా వస్తున్నారా అని రోడ్డు వెంబడి గమని%శీ%చగా , ముందే ఏర్పాటు చేసుకున్న కర్రతో లక్ష్మయ్య వెనుకవైపు నుండి తలపై కొట్టగా బండిపై నుండి కింద పడిన రాజేశంను అదే కర్రతో తలపై పలుమార్లు లక్ష్మయ్య, మల్లయ్య ఇద్దరు కలిసి కొట్టగా మృతుడు అక్కడికక్కడే మరణించాడు. వెంటనే లక్ష్మయ్య, మల్లయ్య, రాజయ్య ముగ్గురు అక్కడి నుండి పారిపోయినారు. పక్కా సమాచారంతో నేరస్థుడు లక్ష్మయ్యను కొత్తపల్లి గ్రామంలోని తన ఇంటి వద్ద సిఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి పట్టుకొని విచారించగా తన తమ్ముళ్ళతో కలిసి రాజేషంను చంపినట్లు నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, కర్రను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కలవేన రాజయ్య, మల్లయ్య లు పరారీలో ఉన్నారు. సాక్ష్యాధారాలు సేకరించి కేసును ఛేదించి నిందితుని పట్టుకున్న పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందిని ఏసిపి కృష్ణ అభినందించారు. సమావేశంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# వివేకానందాలో టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధిపై ముగిసిన శిక్షణ కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధిపై మూడు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమం ముగిసిందని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్. మహమ్మద్ అబ్దుల్ సలీం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అన్ని అంశాలపై సరైన అవగాహన, నైపుణ్యాభివృద్ధిని సాధిస్తేనే విజయాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు.




అనంతరం టాస్క్ ట్రైనర్ ఆంటోనీ డిసోజ మారుతున్న ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా మనల్ని మనం వివిధ నైపుణ్యాలతో మెరుగుపరుచుకున్నట్లయితేనే అనుకున్న లక్ష్యాలను చేరుకొని ఉన్నత జీవితాన్ని ఆస్వాదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి.హెచ్. శ్రీనివాస్, టి.పి.ఓ డాక్టర్. మహమ్మద్ అబ్దుల్ సలీం, ఏ.సి.వో. బండి సంపత్ కుమార్,ఏ.వో. బండి శ్రవణ్ కుమార్, బి.రామేశ్వరరావు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువు తో పాటు ఆటల్లో రాణించాలి సూచించారు

(మొదటి పేజి తరువాయి)

వీర్నపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించి, వారితో సరదా గా కాసేపు వాలి బాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆటలు దేహదారుఢ్యానికి, మనోవికాసానికి దోహదం చేస్తాయని వివరించారు. ఇక్కడ డీఈవో రమేష్ కుమార్, జిసిడిఓ పద్మజ, తహసిల్దార్ మారుతి రెడ్డి ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం

(మొదటి పేజి తరువాయి)

ఇంచార్జ్ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ దీప దాస్ మున్షి, ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ సీఎం సలహాదారులు హార్కర్ వేణుగోపాల్ , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , శాసనసభ్యులు విజయ రమణారావు, కవంపల్లి సత్యనారాయణ, శాతవాహన చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జిలు, నాయకులు, జువాడీ నర్సింగ్ రావు, రోహిత్ రావు ,సత్యనారాయణ గౌడ్, బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి, ఆరేపల్లి మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న చలో సంక్షేమ భవన్ జయప్రదం చేయండి

**- కరీంనగర్ లో పోస్టర్ ఆవిష్కరించిన కేవీపీఎస్ నాయకులు**

**సూర్య కరీంనగర్ టౌన్**




సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీన హైదరాబాదులోని సంక్షేమ భవన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ తెలిపారు. ధర్నా పోస్టర్ ను మంకమ్మ తోటలోని జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా తిప్పారపు సురేష్ మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో పెంచిన మెస్ చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్లో ఉన్న నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారం మెనూ అందడం లేదని కేవలం ప్రభుత్వం మెనూ చార్ట్ చూపి విద్యార్థుల యొక్క కడుపులను మడుస్తుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షల 30 వేల మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుతున్నారని హాస్టళ్లకు మౌలిక వసతులు శాశ్వత భవనాలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు గతంలో ప్రభుత్వం హాస్టల్లో మరమ్మత్తుల కోసం కొంతమేర నిధులను విడుదల చేస్తామని చెప్పి ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. సంక్షేమ హాస్టల్లో అపరిశుభ్రత రాజ్యం ఏలుతుందని విషపురుగులు హాస్టల్ లోకి ప్రవేశించి విద్యార్థులకు హాని తలపెడుతున్నాయని వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెరిగిన ధరల ప్రకారం 2500 రూపాయలు మెస్ ఛార్జీలు పెంచాలని. హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాలు కొనసాగుతున్నయని వీటికి శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ నగర అధ్యక్షుడు పులిపాక సాయికుమార్. కండె రాజు జిల్లా సహాయ కార్యదర్శి. వినయ్ సాగర్ . ప్రశాంత్, ఉన్నారు.

## మున్సిపల్ సర్వసభ్య సమావేశం బహిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం అధికారులు రాలేదన్న కారణంతో కౌన్సిలర్లు సమావేశం నుండి బయటకు వెళ్లిపోయారు. గత కొన్ని సమావేశాల నుండి మున్సిపల్ అధికారులలో కొందరు సమావేశానికి హాజరు కావడం లేదని, దీని వల్ల పరిపాలన ఇబ్బంది అవుతుందని వారన్నారు. సమావేశానికి అందరూ అధికారులు హాజరైనప్పుడే వస్తామని కౌన్సిలర్లు అన్నట్లు తెలిసింది. దీంతో సర్వసభ్య సమావేశం మరోసారి అధికారులందరూ హాజరయ్యాలే చూసి సమావేశం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు.

## పూర్వ ఆచార్యులకు వీడ్కోలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మోడల్ స్కూల్ ఘన్ముకులలో బదిలీపై వెళ్లిన పూర్వ ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతూ విద్యార్థులు సన్మానం చేశారు. అలాగే నూతనంగా వచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో, పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఘన్ముకుల నూతన ప్రిన్సిపల్ ఎండి. మోయిజ్ భేగ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు బానిస అయితే జీవితమే వృధా

**- డాక్టర్ ఆల్ఫియా కుల్సం**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

మొహమాటం వల్లనో, యాంత్రికత వల్ల మోజుతోనో, ఇతరుల బలవంతం పైన డ్రగ్స్ కు బానిస అయితే వారి జీవితం వృధా అవుతుందని ప్రభుత్వ ఆసుపత్రి సైక్రియాటిస్ట్ డాక్టర్ అల్ఫియా కుల్సం అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసిటిసి, సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం అలవాటుగా కాకుండా ఒకరి బలవంతమైన, వివిధ సందర్భాల్లో జరిగే పార్టీల వద్ద కొద్దికొద్దిగా మొదలైన అలవాటు జీవితాన్నే మార్చి వేస్తుందని అన్నారు. చివరికి మత్తు అలవాట్లను మార్చివేసి దానికి బానిస చేస్తుందని, మత్తు లేకపోతే బతకలేని పరిస్థితి వస్తుందని అన్నారు. డ్రగ్స్ కు బానిస అయిన వారి జీవితం సమాజానికి బరువుగా మారుతుందని, కుటుంబం పరువు బజారున పడుతుందని అన్నారు. బానిస అయిన తర్వాత విచక్షణా జ్ఞానం కోల్పోయి బంధువుల పట్ల, స్నేహితుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తారని అన్నారు.



అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు విద్యార్థుల మీద ఎన్నో ఆశలు ఉంటాయని, విద్యార్థి చదువు పూర్తయిన తర్వాత ఉన్నత చదువులకు వెళ్ళవలసి వస్తుందని లేదా ఉద్యోగం చేయవలసి వస్తుందని, తల్లిదండ్రుల ఆశలన్ని విద్యార్థుల పైనే ఉంటాయని, అందువలన తల్లిదండ్రుల పరిస్థితి పట్ల గౌరవంతో జీవిస్తూ విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లు అలవాటు చేసుకోవద్దని, చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఇంటర్నెట్ ను, మొబైల్ ఫోన్ల ను మంచి పనుల కోసం వినియోగించాలని అన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ఆల్కహాల్ సేవించరాదని, విద్యార్థుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. చెడు అలవాట్లు ఉండటం వలన యువత ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, శరీరం క్షీణిస్తుందని, తమ పని తాను చేసుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి ఫౌండేషన్ బాధ్యులు మహమ్మద్ అంకూష్, డాక్టర్ యోగేష్ పుండలిక్, కే. రమేష్, పి. కొండల్ రెడ్డి, గాయకుడు తెలుగు అధ్యాపకుడు నవీన్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లింకు రోడ్లను పునర్నిర్మాణం చేయాలి

**- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు :సుంకరి సంపత్**

**సూర్య- మానకొండూర్:**



మండలంలోని గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లన్నీ శిథిలావస్థలకు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాడిని పునిర్మానం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. శనివారం పోచంపల్లి గ్రామంలోని సీపీఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ కామ్రేడ్ గోరెమీ అధ్యక్షతన సీపీఎం పార్టీ అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి 2నిమిషాల మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన సంపత్ మాట్లాడుతూ మండలంలో జమ్మికుంట హైవే నుండి ఊటూరు గ్రామానికి వెళ్లే లింక్ రోడ్డు,మానకొండూరు నుండి లింగాపూర్,వెల్ది, లక్మీపూర్, వేగురుపల్లి వరకు వెళ్లే రోడ్డు మొత్తం శిథిలమైపోయిందన్నారు. అదేవిధంగా లలితాపూర్ నుండి దేవంపల్లి వెళ్లే రోడ్డు గుంతల మయమైందన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి అబ్దుల్ ఘోరమియా, శాఖ సభ్యులు అబ్దుల్ కరీం, ఫటాన్ బడా సాబ్, పటాన్ హెూలీ ,సయ్యద్ బడేసాబ్, హుస్సేన్, సాదుల్లా ,పటాన్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య కు ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ప్రభుత్వం ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని, వెంటనే అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వంగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, కానీ అమలు మాత్రం జరగడం లేదని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కనకం కుమారస్వామి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వెంకట సంజీవరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కన్నెబొయిన శ్రీనివాస్ యాదవ్, ఊకంటి మల్లాచారి, మొలుగూరి ప్రభాకర్, కెయు జెఏసి వ్యవస్థాపక సభ్యులు జవ్వాజి కుమార్, అన్నం ప్రవీణ్, దబ్బుట రాజు, మల్లేష్, కంది దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

## మెకానిక్ ల ఔదార్యం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకునే ఉద్దేశంతో హుజురాబాద్ కు చెందిన మెకానిక్ లు 44 వేల రూపాయలు జమ చేసి విరాళం ఇచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆల్ టు వీలర్స్ మెకానిక్ ల వెల్ఫేర్ సొసైటీ సభ్యులు వరద బాధితుల కోసం 44 వేల రూపాయల విరాళంను సొసైటీ జిల్లా అధ్యక్షులు కొండలరావు కు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట చారి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సాంబార్ లతో పాటు పలువురు మెకానిక్ లు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు పై అవగాహన

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి నరేందర్ రెడ్డికి మద్దతుగా వివిఎస్ఆర్ యూత్ ఫోర్స్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వారికి ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని లక్షలాది మంది పట్టభద్రుల ఆకాంక్షలు నెరవేర్చడానికి వి నరేందర్ రెడ్డి ముందుకు వస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డిఏ, ప్రైవేట్ ఉద్యోగులకు పన్నెండు నెలల వేతనం, రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు, ఇతర సమస్యలపై శాసన మండలిలో పోరాడే శక్తి అన్న నాయకుడని తెలిపారు. విద్యా రంగం పటిష్టత, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అహర్నిశలు కృషి చేసే సత్తా ఉన్నా వ్యక్తి అని కొనియాడారు. అలాంటి యువ నాయకుడికి పట్టభద్రులందరూ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంత పట్ట భద్రులు అంతా ఒక తాటిపైకి వచ్చి భారీ మెజార్టితో గెలిపించుకోవాలని, ఇందుకోసం పట్టభద్రులు అందరు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిఎస్ ఆర్ యూత్ ఫోర్స్ నాయకులు రాజు, రఫీ నాగరాజు, సమ్మయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన నవోదయ విద్యార్థులు

**2సూర్య, చొప్పదండి**



పీఎం. శ్రీ.జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనగా వీరిలో ముగ్గురు విద్యార్థిని విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి. మంగతాయారు తెలిపారు.నవోదయ విద్యాలయ సమితి న్యూఢిల్లీ తరపున హ్యాండ్ బాల్ పోటీలలో బి. పల్లవి 8వ తరగతి, శశాంక్ 11 వ తరగతి, మని చరణ్11 వ తరగతి విద్యార్థులు ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు.వీరికి శిక్షణ ఇచ్చిన ఎస్. రాధిక పి. ఈ. టి. టీచర్ ఎస్జీఎఫ్ఐ కి సెలెక్ట్ అయిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు.నవోదయ విద్యాలయ చొప్పదండి లో జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష 2025 -2026 సంవత్సరమునకు గాను 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరూ వారి యొక్క బంగారు భవిష్యత్తు కొరకు తప్పనిసరిగా 23వ సెప్టెంబర్ 2024 లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ మంగతాయారు కోరారు.

## కబడ్డీ క్రీడాకారులకు అభినందనలు

**సూర్య తిమ్మాపూర్**



హుజురాబాద్ లో ఈనెల 23 న జరగనున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్న జిల్లా ప్రజా పరిషత్ మహాత్మ నగర్ పాఠశాల విద్యార్థులు సంధ్య ,అనిత, శివాని, సంజనలను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బన్సులాల్, పాఠశాల సిబ్బంది అభినందిచారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**సూర్య, చొప్పదండి**



స్వాతంత్ర్య సమరయోదులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, పద్మశాలి ముద్దుబిడ్డ, కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దండే రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ నేతన్నల కొరకు విశేషంగా కృషి చేశారని ప్రత్యేక తెలంగాణ కోసం బాపూజీ అహర్నిషలు కృషి చేసారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్, పవర్,లూం యాజమాన్య సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్స్ మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, దండె లింగన్న, ఎలిగేటి తిరుపతి, చేనేత సహకార సంఘం అద్యక్షులు అనుమల్ల నర్సయ్య, పెంటి భూమయ్య, సిరిపురం జనార్ధన్, కళ్యాడపు శ్రీనివాస్ జక్కని మల్లేశం, పవర్ లూం కార్మీక సంఘం అద్యక్షులు మారంపల్లి నాగభూషణం, చేనేత సహకార సంఘం కార్మీకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపుర్ గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలపటం దుర్మార్గం

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి మండలం మల్కాపూర్ గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలపాలంటూ ప్రతిపాదనలు పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్ విలీనం సిఫారసును వెనుకకు తీసుకోవాలని అని మల్కాపూర్ గ్రామానికి చెందిన యువకుడు గంగాధర చందు అన్నారు.మల్కాపూర్ గ్రామం పూర్తిగా వ్యవసాయ ఆదారిత కుటుంబాలు ఉపాధి హామీ కూలీలు రైతు కూలీలు ఎక్కువగా ఉన్న ఈ గ్రామాన్ని కార్పొరేషన్ విలీనం చేయడం ద్వారా పన్నుల భారం భరించలేము.జీవనోపాధి కోల్పోతాం...బతకులు కష్టంగా మారుతాయి... కాబట్టి ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రతిపాదనలతోనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. మీ ఈ నిర్ణయం మా గ్రామ ప్రజలందరి మనోభావాల్ని దెబ్బతీసే విధంగా ఉంది.కావున మా గ్రామ ప్రజల కోరికలను మనోభావాలను పరిగణనలోకి తీసుకుని ఈ కార్పొరేషన్ లో మా గ్రామ విలీన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారని ఆశిస్తున్నాము.మల్కాపూర్ గ్రామాన్ని బలవంతంగా కలపాలని చూస్తే న్యాయపోరాటం చేస్తామని మా గ్రామాన్ని మేము రక్షించుకుంటామని తెలియజేస్తున్నాం అని అన్నారు.

## నూతన ఆవిష్కరణలో మొదటి బహుమతి

**సూర్య, వీణవంక**



శ్రీ సరస్వతి శిశు మందిర్ కోరుట్ల పాఠశాలలో జరిగిన విభాగ్ స్థాయి గణిత, విజ్ఞాన మేళా(సిద్ధిపేట, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలు) కార్యక్రమంలో డాక్టర్ వేముల రవి కిరణ్ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి పాఠశాలలో చదువుతో పాటు సంస్కారం నేర్పుతూ నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ పెరుగుతున్నందున్న వాటికి అనుకూలంగా సైన్స్, గణిత విజ్ఞాన మేళా నిర్వహించడం గొప్ప విషయం అని, సదాచారం బోధిస్తూ పిల్లలకు మంచి విలువలు నేర్పుతూ ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నారని ఆచార్య బృందాన్ని అభినందించారు. ఈ ప్రదర్శనలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల వీణవంక విద్యార్థి రాజోజుల ఆదిత్య చారికి నూతన ఆవిష్కరణలో మొదటి బహుమతి అందజేశారు.

## 28న విద్యార్థులతో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 28న హుజురాబాద్ పట్టణంలో డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ పాలడుగు అలేఖ్య అన్నారు. శనివారం కోర్టు హాలులో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇందిర, ప్రధానోపా ధ్యాయురాలు శోభారాణి, మ్యాక రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**సూర్య -కోరుట్ల**



స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలను పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీనివాసులు మాట్లాడుతూ బాపూజీ నిరంతరం తెలంగాణ కొరకు శ్రమించిన నాయకుడు అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్లు ఏం బేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ,నాయకులు చిన్న విశ్వనాథం,ఆడెపు మధు, గుడ్ల మనోహర్,జిల్లా ధనుంజయ్,జక్కుల జగదీశ్వర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, బింగి వెంకటేష్, జక్కుల ప్రవీణ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో......**

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజంలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారన్నారు కన్న కలలు తీరక ముందే తుది శ్వాస విడిచారని అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తన సర్వస్వం ధార పోశారన్నారు తన జీవితకాలం అంతా ప్రజల కోసమే పరితపించాలని తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు బాపూజీ ఒకరని తెలంగాణ విముక్తి కల్పించేందుకు నిజాం పాలకులను ఎదిరించారన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచారు స్వాతంత్ర సమర యోధుడిగా సీనియర్ నేతగా తన ప్రభావాన్ని చూపగలిగారు వారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్‌తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, అన్నం అనిల్, ఎంబేరి సత్యనారాయణ, కస్తూరి రమేష్ ,చిటిమెల్లి రంజిత్ గుప్త, నాయకులు ముల్క ప్రసాద్, గొనె రాజేష్ కన్న, సదుల వెంకటస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని సన్మానించిన పిసిసి ప్రెసిడెంట్

**సూర్య జగిత్యాల**



పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.గత 40 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి రాజీలేని పోరాటం చేసిన మీరు అభినందనీయులు అని, ఇక ముందుకూడ మీరు మాకు దిక్సూచిగా అండగా నిలవాలని,మీరు చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గుర్తు చేసుకుంటుందని కొనియాడారు. మున్ముందు మీ సేవలు ఉపయోగించు కోవడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,త్వరలోనే మిమ్మల్ని ఉన్నత స్థానంలో గౌరవిస్తామని అన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

**సూర్య పెగడపల్లి**



పారిశుద్ధ్య పనుల్లో అలసవత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ బి.గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని మద్దులపల్లి, రాజారాంపల్లి గ్రామాలను శనివారం అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామా లలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి రోజు తప్పనిసరిగా మురుగునీటి కాలువలను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ట్రాక్టర్ ద్వారాచెత్త సేకరించి డంపింగ్ యార్డ్ లో వేయాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఓవర్ హెడ్ మంచి నీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా క్లీన్ చేయాలని బావులలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సంబం ధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్య పనుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్య వైఖరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ మహేందర్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నరేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి నాలుగు రోజుల జైలు శిక్ష

**సూర్య జగిత్యాల**

మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఇద్దరికి నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ శనివారం తీర్పు చెప్పారు. జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండలం పూడూరు కు చెందిన వడ్లకొండ నాగభూషణం, మెట్పల్లికి చెందిన గుండేటి మధుసూదన్ అనే ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి ఒక్కరికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్టు ఎస్ఐ వివరించారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రామాజీపేట విద్యార్థులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోనీ రామాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థిని, విద్యార్థులు జగిత్యాల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జల నరేందర్ తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల జరిగిన మండల స్థాయి క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి వీరు వాలీబాల్,కబడ్డీ,ఖో-ఖో, అథ్లెటిక్స్ విభాగాలలో జిల్లా స్థాయికి ఎంపికయ్యారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బిజెపి సభ్యత్వ నమోదు చేసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ**

**సూర్య, మల్యాల**



బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం మొదటి స్థానంలో ఉండాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు శనివారం మండల కేంద్రంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సాయి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సంద`ర్భంగా మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభక్క మాట్లాడుతూ మల్యాల మండలంలో గత పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ అత్యధిక మెజార్టీ గెలిపించారు దానికోసం ప్రతి బూత్ అధ్యక్షుడు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెరక శ్రావణ్. గుగ్గిళ్ళ రమేష్. వాసాల రమేష్. మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం. బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండా గ్రామపంచాయితీలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్న అరిగడ్డి రాజేష్‌కి తీవ్ర జ్వరం రావడం వలన నిజామాబాద్ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకునేందుకు సుమారు 2 లక్షలు ఖర్చు అయింది. సహాయం చేయడానికి తోటి కార్యదర్శులు స్నేహితులు బంధువులు ద్వారా సేకరించిన రూ.20000 రూపాయలను మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ చేత ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తిమ్మాపూర్ తండా పంచాయితీ కార్యదర్శి నిరోష, నాయకులు భూక్య విజయ్ పాల్గొన్నారు.

## బీర్పూర్ దేవస్థానం హుండి లెక్కింపు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం హుండీ ద్వారా స్వామివారికి సమకూరిన ఆదాయాన్ని లెక్కించారు. హుండీ ద్వారా రూ.4,48,405 సమకూరినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవాదాయశాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాజమౌళి, ధర్మపురి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థానం మాజి ఉత్సవ కమిటీ సభ్యులు సామ్రాట్, పోలీసు సిబ్బంది ముత్తయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చకులు వొద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్, చిన్న సంతోష్ కుమార్, మధు కుమారా చార్యులు, భీరుపూర్ గ్రామపంచాయతీ మాజి సభ్యులు భైరవేణి సత్యనారాయణ గౌడ్, తిరుమల సేవా గ్రూప్ ఇంచార్జి.రవీందర్, సభ్యులు భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**సూర్య -కోరుట్ల**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదాన ప్రాంగణంలోగల శ్రీ దుర్గా దేవాలయంవద్ద దేవి శరన్నవ రోవృత్సవాల కరపత్రాన్ని శనివారం మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్‌తో పాటు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులుఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయ నిర్వహణ కమిటీ ఏర్పాట్లు చేస్తున్న మన్నారు.

## తిరుమల లడ్డు కల్తీ భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల అర్బన్**



తిరుమల లడ్డూ కల్తీ వివాదం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్‌ను వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు.కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీసారన్నారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు, జిల్లా ప్రధనకార్యదర్శి అక్కినపెళ్ళి కాశీ నదం, పుప్పాల సత్యనారాయన, నారెందుల శ్రీనివాస్, రాములు , వేముల సంతోష్, వేముల పోచమల్లు, కట్ట విజయ్, బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, అడ్డగట్ల పరంధం, బోగ దేవన్న, రాపర్తి రవి, సిరిపురం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మేడిపల్లి**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి నాయకత్వంలో మేడిపల్లి మండల కేంద్రంలోని పోతు దేవక్కాకు 31000/-రూపాయల,మకిలి సుగుణకు 40000/-రూపాయల, గౌరీకార్ రేఖకు 49000/-రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మండల వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మ్యాదరి లాజర్,గ్రామ శాఖ ప్రెసిడెంట్ పూద్ర సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య,దాసరి శంకర్,మండల సహాయ కార్యదర్శి బలగం రాజేష్,పోతు అశోక్, మ్యాకల రాజులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సహకార సంఘం అభివృద్ధి కోసం కృషిచేసిన మాదాడి సత్యనారాయణ రెడ్డి

### - మాజీ చైర్మన్ సంతాప సభలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**

సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తూ సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శనివారం మంథని సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం మాజీ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ కరీంనగర్ ఉపాధ్యక్షుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రస్తుత, గత పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సత్యనారాయణ రెడ్డి ఎస్సారెస్పి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా పనిచేసి, కాలువ లైనింగ్ పనులు చేపట్టి, మంథని ప్రాంతంలోని టేలెండ్ ప్రాంతాలకు నీరందించిన ఘనత సత్యనారాయణ రెడ్డి దేనని అన్నారు. రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటూ ఒక విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు సత్యనారాయణ రెడ్డి అని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన సమయంలో మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీధర్ బాబు సహాయ



సహకారాలతో సింగిల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికై మంథని ప్రాంత రైతులకు సంఘం ద్వారా వివిధ రకాల రుణాలు అందించడం జరిగిందని అన్నారు. అంతేగాకుండా పెంకుటిల్లులో ఉన్న సంఘ కార్యాలయానికి సత్యనారాయణ రెడ్డి, అప్పటి పాలకవర్గం సమిష్టి కృషితో పక్కా భవన నిర్మాణం కోసం డిసిఎంఎస్ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి కార్యాలయ భవన నిర్మాణం, గోదాం నిర్మాణం చేపట్టారని అన్నారు. అంతేగాకుండా వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించడానికి కేంద్రాల మంజూరు తీసుకువచ్చి విజయవంతంగా నిర్వహించారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతులకు ఎరువుల కొరత లేకుండా తీర్చిన ఘనత సత్యనారాయణ రెడ్డి దని అన్నారు. అలాగే సత్యనారాయణ రెడ్డి హాయాంలో వెంకటాపూర్ లో గోదాం నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సత్యనారాయణ రెడ్డి స్ఫూర్తిని తమ పాలకవర్గం కొనసాగిస్తూ రైస్ మిల్లర్ల దోపిడి నుంచి రైతులను కాపాడేందుకు నాగారం గ్రామ శివారులో రైస్ మిల్లు నిర్మాణానికి భూమి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. వివిధ శాఖాపరమైన అనుమతులు రాగానే రైస్ మిల్లు నిర్మాణం చేపట్టి కస్టమ్ మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సరఫరా చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత, గత పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముందుగా రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ-సురేష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మూల సరోజన, ఏఎంసి మాజీ చైర్మన్లు అజీంఖాన్, ఆకుల కిరణ్, సంఘ మాజీ ఉపాధ్యక్షుడు కూర కోటేష్, మాజీ డైరెక్టర్లు గూడ రాజిరెడ్డి, మెట్టు నోమారెడ్డి, రయీస్ అహ్మద్, గూడెపు శ్రీనివాస్, నాయకులు గుండా పాపారావు, బెజ్జంకి డిగంబర్, మంథని విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకుపాల్పడుతున్న ఇనుముల సత్యనారాయణ, ఏ సతీష్‌పై మరో కేసు నమోదు

**సూర్య మంథని**

మంథని మండలం నాగారం గ్రామస్తుడు ప్రస్తుతం మంథనిలో ఉంటున్న బెల్లంకొండ రవీందర్ రెడ్డి అనే వ్యక్తిని బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడ్డ ఇనుముల సతీష్ పై మరో కేసు నమోదు చేసినట్లు మంథని పోలీసులు తెలిపారు. రవీందర్ రెడ్డి కాంట్రాక్టు వర్క్ చేస్తూ,అతనికి 2024 మే నెలలో 5 కాంట్రాక్టు పనులు రాగా అట్టి వాటిలో మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని చేస్తుండగా అక్కడికి తేదీ: 21-7-2024 రోజున మాజీ ఉపసర్పంచ్ అయిన ఇనుముల సత్యనారాయణ, ఏ సతీష్ వెళ్లి ఫిర్యాదిని నీకు బాగా కాంట్రాక్టులు వచ్చినవి కదా నాకు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, లేకపోతే నీ కాంట్రాక్టు బిల్లులు రాకుండా చేస్తానని గతంలో కూడా నేను కాంట్రాక్టు బిల్లులు రాకుండా, ఇల్లు నిర్మాణాల గురించి కోర్టులో పిల్ వేసి నిలిపివేసినానని, కూల్చి వేయించినానని పలుసార్లు బెదిరించగా ఫిర్యాదారుడు



అతనికి భయపడి తేదీ: 28-8-2024 రోజున అతని యొక్క స్నేహితుని తో యుక్తంగా బిఎస్ ఫంక్షన్ హాల్ దగ్గర గల మెయిన్ రోడ్డు వద్ద అతనికి ఒక లక్ష రూపాయలు ఇచ్చినాడని, అయినా కానీ ఇనుముల సతీష్ మిగతా లక్ష రూపాయలు ఇవ్వమని లేకపోతే ఆస్తి, ప్రాణ నష్టం కలిగిస్తానని పలుసార్లు ఫిర్యాదిని బెదిరించినాడని ఇన్ని రోజులు ఫిర్యాదారుడు అతనికి భయపడి దరఖాస్తు ఇవ్వలేదు అని ఫిర్యాదు ఇవ్వగా అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా మంథని ప్రజలు మరియు, వ్యాపారస్తులు గాని, కాంట్రాక్టర్స్ గాని, రియల్టర్స్ గాని, ఇంకా బాధితులు ఎవరైనా ఉంటే అతనికి భయపడకుండా నిర్భయంగా పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగలరని, ఇప్పటివరకు ఇనుముల సతీష్ పై మంథని పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, రామగిరి పోలీస్ స్టేషన్ లో ఒక కేసు మొత్తం నాలుగు కేసులు నమోదు అయినట్లు, పై మూడు కేసులలో ఇనుముల సతీష్ కు సహకరించిన రావికంటి సతీష్ ను అరెస్టు చేసి జైలుకు పంపించామని అన్నారు. త్వరలోనే ఇనుముల సతీష్‌ను కూడా అరెస్టు చేసి గౌరవ కోర్టు ముందు హాజరు పరుస్తామని మంథని సీఐ బి. రాజు గౌడ్ పేర్కొన్నారు.

## దాతల సహాయంతో అంత్యక్రియలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన మండ సురేష్ ఇల్లందకుంట మండలం మల్రివానిపల్లి శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా సురేష్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడంతో అంత్యక్రియలు చేయలేని పరిస్థితులలో ఉన్నారు. సురేష్ కుటుంబ పరిస్థితులను గమనించి స్థానిక మాజీ ఎంపిటిసి పోశాల సదానందం పలువురి నాయకులు గ్రామస్తుల దృష్టికి తీసుకుపోగా తలో కొంత పోగుచేసి రూ 30 వేలు జమ చేసి సురేష్ దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ దహన సంస్కారాల కోసం డబ్బులు జమ చేయడానికి కృషిచేసిన పోశాల సదానందం ను, ఆర్థిక సహాయం అందించిన పలువురికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం, ఉయ్యాల పోచాలు తదితరులు పాల్గొన్నారు. మృతునికి భార్య అంజలి కుమారుడు,కూతురు ఉన్నారు.

## పత్రికా ప్రతినిధులకు నమస్కరిస్తూ

**సూర్య కమాన్‌పూర్**



కమాన్పూర్ మండల కేంద్రంలో పద్మశాలి సేవా సమితి మంథని నియోజకవర్గ కన్వీనర్ తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమం ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు సేవలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని పార్టీనా నాయకులు అన్ని కుల సంఘ నాయకులు కొండా లక్ష్మణ్ బాబుజీ చేసిన సేవలు కొనియాడినారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రామ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మగాని అనిల్ నీలం శ్రీనివాస్ బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కుక్క రవీందర్ చత్రపతి శివాజీ వ్యవస్థాప ఎలా బోయిన రామ్మూర్తి అధ్యక్షులు జంగపల్లి శ్రీనివాస్ ఆటో యూనియన్ అధ్యక్షులు మొట్ట నరసయ్య మాజీ వార్డు సభ్యులు దాసరి రామచంద్రం సుంచు శ్రీనివాస్ కాసరవి బొంపల్లి మల్లేష్ తాటి పెల్లి శ్రీనివాస్ మట్ట రాజయ్యపవన్ కళ్యాణ్ కందులనరసయ్య సాగర్ల పవన్ పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలికలతో తప్పుగా ప్రవర్తించిన కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి సి హెచ్ వి ఎస్ జనార్దన్ రావు ఒక ఉత్తర్వులో తెలిపారు. తారుపల్లి పాఠశాలలో పనిచేస్తున్న పి సదానందం (ఇంగ్లీష్), అబ్దుల్ ఖాదరి (బయో సైన్స్) లను బోధించే స్కూలు అసిస్టెంట్లు పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు తెలిపారు. విద్యార్థినిల పట్ల ఉపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని బాలికల తల్లిదండ్రులు ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేయగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేస్ నమోదైనట్లు కాల్వ శ్రీరాం ఎస్సై ఎస్ వెంకటేష్ తెలిపిన విషయం తెలిసిందే. అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జిల్లా ఇన్చార్జి డి ఈ ఓ జనార్దన్ రావు ఇటీవల విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కు నివేదిక అందించారు. జిల్లా విద్యాధికారి నివేదిక మేరకు అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు లకు తారుపల్లి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## హెల్త్ సబ్ సెంటర్‌కు ఇరవై లక్షల నిధులు మంజూరు

### - మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు

**సూర్య ముత్తారం**



హెల్త్ సబ్ సెంటర్కు నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో గల మెడికల్ హెల్త్ సబ్ సెంటర్ కు పక్కా భవనాన్ని నిర్మాణం కోసం ఐటి, భారీ పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. మెడికల్ హెల్త్ సబ్ సెంటర్కు నిధులు మంజూరు చేయడానికి కృషి చేసిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య ముత్తారం**



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పున సదానందం.

ముత్తారం మండలం లోని దర్యాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు బదిలీపై వెళుతుండగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ఘనంగా సన్మానించారు. అనంతరం చొప్పరి సదానందంను మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, దర్యాపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

### - మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి

**సూర్య మంథని**



ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి సంబంధించిన జీవనోపాధి మెరుగు పరుచుటకు సర్వే చేయుటకు ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మెప్మ ఆర్పిస్ తో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా సర్వేను పూర్తి చేయలనీ ఈ సర్వే ద్వారా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో అందరికీ ఉపాధి కలిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపరిండెంట్ ఎన్ మనోహర్ , మెప్మ డి ఎం సి సతీష్ పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట

## - కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్

**సూర్య, కరీంనగర్ టౌన్**

రైతుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో వంగిన పోల్ లను, లూస్ లైన్ లను సరిచేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని మోటార్లకు పెట్టుకున్న ఆటో స్టార్టర్లను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఆటో స్టార్టర్ల వలన నిరంతరంగా మోటార్లు నడవటం వలన నీరు వృధా అవుతుందని అలాగే మోటార్ల జీవిత కాలం తగ్గిపోయి త్వరగా మోటార్లు దెబ్బతినే అస్కారం ఉందని వివరించారు.కావున దయచేసి ఆటో స్టార్టర్లను తొలగించి, సహజ వనరులైన నీరు వృధా కాకుండా చూడాలని, మోటార్ల జీవిత కాల ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరుతున్నామన్నారు అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరఫరా అందించడానికి వ్యవసాయ పంప సెట్లకు కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ ఫిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్‌కి వెళ్తుంది. సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే ఫెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబంధిత SPM షెడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ తర్వాత SPM షెడ్ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను తీసుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్‌లో నమోదు చేయడం తో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడం తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది. ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు. రైతులందరూ తప్పకుండ 1912కి ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలని కోరుతున్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. రైతులు, వినియోగదారులు స్వయంగా విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బంది ని సంప్రదించి పనులను చేసుకోవాలని కోరుతున్నారు.

## సైన్స్ ఫేర్‌లో విజయం సాధించిన
# కరీంనగర్ శిశు మందిర్ విద్యార్థులు

**సూర్య, కరీంనగర్ టౌన్**



కోరుట్ల శిశు మందిర్ కేంద్రంగా నిర్వహింపబడిన విభాగ్ సైన్స్ ఫేర్‌లో నాలుగు జిల్లాల శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మన కరింనగర్ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు.ప్రథమ స్థానంలో కుమారి లాస్య, నాడెం సాధన, పడిగెల రిషిక,రాగుల బంగారం, రంగు రామ్ చరణ్, మంద సుశాంత్, గాజుల ఆశ్రిత, చెరుకూరి సాక్షి, గాదే లవన్ కుమార్, గాదే కుశల్ కుమార్ విజయం సాధించగా, ద్వితీయ స్థానంలో మోర సహశ్వంత్, అట్ల శ్రీలక్ష్మి, ఉమ్మారెడ్డి నిశ్విత, బూదిరెడ్డి స్మైలీ శ్రీ, మల్లగల సాన్విక, గాండ్ల రక్షిత నిలిచి సత్తా చాటారు.వీరి విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి , సమితి అధ్యక్షులు డా.చక్రవర్తి రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు. వీరంతా ఈనెల 25,26,27 తేదీలలో రామచంద్రపురం BHELలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# స్వచ్ఛ భారత్ సేవ

**సూర్య, కరీంనగర్ టౌన్**




ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ భారత్ సేవలో భాగంగా, సాధన స్కూల్ నుండి పాఠశాల చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ రమణ రెడ్డి స్కూల్ విద్యార్థులు ఈరోజు ఉదయం స్వచ్ఛ సురక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో, విద్యార్థులు స్కూల్ చుట్టుపక్కల ప్రాంతాల్లోకి వెళ్లి ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు చెత్తను జాగ్రత్తగా వాడాల్సిన అవసరాన్ని, తద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సురక్షితమైన జీవన పరిస్థితులు కల్పించవచ్చునని ప్రజలకు వివరించారు. సమర్థవంతమైన చర్చలు, వాకబు కార్యక్రమాలతో ప్రజలలో చైతన్యం కలిగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజలు విద్యార్థుల కృషిని ప్రశంసించారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సాయపడతామని హామీ ఇచ్చారు. సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ శ్రీనివాసరావు, స్కూల్ ఉపాధ్యాయులు, స్థానిక అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల దిశానిర్దేశంలో వారికి మద్దతు అందించారు. స్వచ్ఛ సురక్షన్, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలు సమాజంలో పరిశుభ్రతపై కొత్త ఆలోచనలను వ్యాప్తి చేస్తున్నాయి.

## వివేకానందలో అప్ గ్రేడ్
# రిక్రూట్మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన

**సూర్య, కరీంనగర్ టౌన్**



జిల్లా కేంద్రంలోని వివేకనంద డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో 21వ తేదీ అనగా శనివారం రోజున అప్ గ్రేడ్ రిక్రూ ట్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్.మహమ్మద్ అబ్దుల్ సలీం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో పాల్గొంటున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలో తమ యొక్క పూర్తిస్థాయి నైపుణ్యా లను ప్రదర్శించినప్పుడు ఎంపిక సులభం అని పేర్కొంటూ, అందుకు తగిన విధంగా సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో అప్ గ్రేడ్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ సీనియర్ మేనేజర్ సి. హెచ్. వినయ్ కుమార్, యస్ బ్యాంక్ మేనేజర్, బి.కుమార్ లు హాజరైనారు.ఈ డ్రైవ్‌కు184మంది హాజ రుకాగా వీరికి వ్రాత పరీక్ష నిర్వహించినారు.ఈ పరీక్షలో ఉత్తీర్ణత పొందిన వారికి తదుపరి దశలో హైదరాబాదులో మౌఖిక పరీక్షను నిర్వహించి, నియామక ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్, టి.పి.ఓ. డాక్టర్. మహ్మద్ అబ్దుల్ సలీం, ఏ.సి.ఓ.బి.సంపత్ కుమార్, ఏ.వో.బి. శ్రావణ్ కుమార్, బి.రామేశ్వరరావు, అధ్యాపక బృందం, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు
# అద్వితా స్కూల్ విద్యార్థుల ఎంపిక

**సూర్య, కరీంనగర్ టౌన్**



స్థానిక భగత్ నగర్ అద్వితా ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ఈనెల 9 నుండి16 వ తేదీ వరకు జరిగిన ఎస్.జీఎఫ్ (అర్బన్) క్రీడా పోటీలలో ఖో ఖో అండర్ 14 విభాగంలో బాలికల విభాగంలో పి.రిష, బాలుర విభాగంలో కె.ప్రణవ్ సాయి విశేష ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి ఎస్.జి ఎఫ్ క్రీడా పోటీలకు అర్హతను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సౌగాని అనుదీప్ మాట్లాడుతూ పాఠశాలలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి మా వ్యాయామ ఉపాధ్యాయులు మహిపాల్, ఆంజనేయులు చక్కని శిక్షణ ఇప్పించామన్నారు.పాఠశాల విద్యార్థులలో విద్య కార్యక్రమాలతోపాటు, దేహదారుఢ్యాన్ని పెంపొందించే అనేకమైన క్రీడా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు రిష,ప్రణవ్ సాయి లను అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో అద్వితా ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపాల్ మాధురిశ్వేత , పి. ఇ .టిలు మహిపాల్,ఆంజనేయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలి

### - నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్, వ్యాపారస్తుల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం 39 వ వార్డు పరిధిలో కాలనివాసులచే సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని, ప్రజలు సభ్యత్వం చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. సభ్యత్వంలో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టుకుంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని అన్నారు. వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ లు శ్రీనివాస్, నరేందర్, నాయకులు వేణు, వీరేశం, సరోజ, అనిత, వెంకట్ రెడ్డి, రాజగోపాల్, గోవర్ధన్, పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ప్రేమజంట ఆత్మహత్య

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రేమ జంట ఆత్మహత్య చేసుకోవడం స్థానికులను ఆవేదనకు గురిచేసింది. తమ ప్రేమకు పెద్దలు ఒప్పుకోకపోవడంతోనే ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం దోమకొండ మండలం అంబర్‌పేట్ గ్రామానికి చెందిన వీణ(23), కోనాపూర్ గ్రామానికి చెందిన సాయి(24) కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ గురించి ఇరు కుటుంబాలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలని ఇద్దరూ భావించారు. కానీ వీరి ప్రేమను పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో మనస్థాపానికి గురయ్యారు. ఈ క్రమంలో?నే శుక్రవారం సాయంత్రం కోనాపూర్‌లో చెట్టుకు ఉరివేసుకుని సాయికుమార్, అంబర్‌పేట్‌లోని తన ఇంట్లో దూలానికి ఉరేసుకుని వీణా ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఇరు కుటుంబాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. ఆత్మహత్యల సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం కోసం మృతదేహాలను స్థానిక కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

# కళాసిల్క్ చేనేత హస్తకళకు ఆదరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లోని శ్రీ రాజేరాజేశ్వర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళ ప్రదర్శనకు విశేష అదరణ లభిస్తుంది. ఈ మేళాలో పట్టు, ఫ్యాన్సీ డిజైనర్, పోచంపల్లి చీరలు, డ్రస్ మెటీరియల్స్, చుడీదార్స్, సూటింగ్స్ షర్టింగ్స్, జ్యువెల్లరీ, బెడ్ షీట్స్ అందుబాటులో ఉన్నాయని నిర్వహకుడు వినోద్ జైన్ తెలిపారు. అలా గే ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి, కలంకారి, ఉప్పాడల్లో ప్రఖ్యాతి పొందిన చీరలు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా రాజస్థాన్ కోటా బాందేజ న్, బ్లాక్‌ప్రింట్స్, సంగ్నరి ప్రింట్స్, డ్రెస్ మెటీరియల్స్, ఉత్తరప్రదేశ్ జామ్దా ని, బనారస్ లక్నొవి డ్రెస్ మెటీరియల్స్ పాటు పలు రకాల వస్తువులు సర సమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు మేళా అందుబాటులో ఉంటుందని, ప్రజలు విని యోగిం చుకోవాలని కోరారు. ఈ నెల 24 నుండి గోదావరిఖిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో కళా సిల్క్ చేనేత హస్త కళ ప్రదర్శన ప్రారంభం కానుందని నిర్వహకులు తెలిపారు.

## కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

**సూర్య కరీంనగర్ టౌన్**

బ్యాంక్ అసోసియేట్ అధ్యక్షుడు గడ్డం విలాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ రామానుజాచార్యులు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు తిర్మానాలు సభ్యుల చేత ఆమోదింప చేశారు. సభ్యత ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయడం ఇంకొకటి గతంలో పాలకవర్గం తీసుకున్న డివిజన్ తీర్మానాన్ని మరొకసారి సభ్యులతో ఆమోదం తీసుకున్నారు. త్వరలో గంగాధర్ బ్రాంచ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని త్వరలో బ్యాంకులో ఉన్న ఏటీఎం కూడా ప్రారంభోత్సవం జరుగుతుందని కమిటీ తరపున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు మోహన్, ముక్క, భాస్కర్, బిరంఆంజనేయులు, మహమ్మద్ ఖలీమ్ ఖాన్, రేగొండ సందీప్, మూల లక్ష్మి, ఏ విద్యాసాగర్,, లక్ష్మణ్ రాజు, మహమ్మద్ సంయుద్దీన్యాం,క్ సీఈవో నునుగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22 సెప్టెంబర్ 2024




## తెలంగాణలోని యూనివర్సిటీలకు త్యాగధనుల పేర్లను పెట్టడం శుభపరిణామం

### - సిపిఐ పట్టణ కమిటీ సమావేశంలో పంతం రవి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

తెలంగాణలోని యూనివర్సిటీలకు త్యాగధనుల పేర్లు పెట్టడం శుభ పరిణామమని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. శనివారం స్థానిక సుభాష్ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని మూడు యూనివర్సిటీలకు తెలంగాణ ప్రజా ఉద్యమాలకు వన్నె తెచ్చిన సురవరం ప్రతాపరెడ్డి,చాకలి ఐలమ్మ, కొండ లక్ష్మణ్ బాపూజీ పేర్లు పెట్టాలని నిర్ణయించడాన్ని సిపిఐ పార్టీ తరపున స్వాగతిస్తున్నామన్నారు. మరోవైపు సిరిసిల్ల నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టి పెట్టకపోవడంతో మౌలిక సదుపాయాల విషయంలో చాలా సమస్యలు ఎదురవుతున్నాయని ఆరోపించారు.




ప్రధానంగా సిరిసిల్ల పట్టణంలో అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, గతంలో మిషన్ భగీరథ అవసరాల కోసం రోడ్లను అడ్డంగా తవ్వి, కనీసం ఆ గుంతలను పూడ్చకపోవడం ఫలితంగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ విషయంలో స్థానిక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి దృష్టి పెట్టి మౌలిక సదుపాయాల కల్పనను సరిచేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. గతంలో సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సుమారు 3600 మందికి ఇంటి నివేశ పట్టాలు ఇచ్చిందని,అవి ఇచ్చి 45 సంవత్సరాలు కావస్తుందని వాటి రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించకపోవడం ఫలితంగా కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మానేరు వాగులో మట్టి నింపి అక్రమ నిర్మాణాలు చేపట్టారని, పట్టణంలోని కొత్తచెరువు, కార్గిల్ లేక్ పరిసర ప్రాంతాల్లో చెరువు కట్టలకు ఆనుకొని నిర్మాణాలు చేపట్టారని పంతం రవి వెల్లడించారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలను కూడా తొలగించి ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని పంతం రవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జ వేణు,గాజుల లింగం,జంగం జనార్ధన్,ఎగమంటి రాయమల్లు,వావిలాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ వైద్య సలహాలు

### - ఎమ్ స్వాస్ట్ ఆధ్వర్యంలో ప్రాథమిక వైద్య సేవలు

### - నాబార్డు, సింగిల్ విండోల ద్వార రాష్ట్రంలో ప్రథమంగా గంభీరావుపేటలో ఏర్పాటు

**సూర్య, గంభీరావుపేట**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు విలువైన సూచనలు అందించడమే లక్ష్యంగా ఈ క్లినిక్ ద్వారా అందిస్తున్న డిజిటల్ వైద్య సేవలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు రిసోర్సు పర్సన్ షరీఫ్, నాఫ్స్ కాబ్ మాజీ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయి సహకార సంఘ ఆవరణలో ఎమ్ స్వాస్ట్, నాబార్డు ద్వార ఏర్పాటు చేసిన ఈ క్లినిక్ ను శనివారం ఎమ్ స్వాస్ సౌత్ ఇండియా మార్కెటింగ్ రీజినల్ హెడ్ శరత్ చంద్రతో కలిసి వారు ప్రారంభించారు. ఒక్కో కుటుంబం రూ.365 చెల్లించినట్లయితే సంవత్సరం పాటు తమ అనారోగ్య సమస్యలపై ఎమ్ స్వాస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా భారత దేశంలో 3500 ఈ క్లినిక్ కేంద్రాలను ఏర్పాటు చేశామని శరత్ చంద్ర తెలిపారు. ప్రీమియం చెల్లించిన వారికి ఏడాది పాటు ఈ క్లినిక్ ద్వార 400 మంది వైద్యులు ఆన్లైన్లో ఆడియో, వీడియో ఆధారంగా రోగులకు పలు సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. అదే విదంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక సహకార సంఘాలు, నాబార్డు సౌజన్యంతో ఉమ్మడి కరీంనగర్ వరంగల్ రంగారెడ్డి ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 16 ఈ క్లినిక్ కేంద్రాలు ఏర్పాటు కు ఎంచుకున్నామని వారు తెలిపారు అందులో మొట్టమొదటగా గంభీరావుపేటలో ఈ క్లినిక్ ను శనివారం ప్రారంభించామని అన్నారు. సంఘ పరిధిలోని ప్రజలు వీక్లీనిక్ వచ్చి తమ అనారోగ్య సమస్యలపై డిజిటల్ వైద్య సేవలలో భాగంగా ఆన్లైన్లో వైద్యుల సలహాలు తీసుకుని అనంతరం మీకు అందుబాటులో ఉన్న వైద్యశాలలో చికిత్స పొందవచ్చని అంతేకాకుండా 38 రకాల మందులను ఉచితంగా అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సలహాలు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్న ఈ క్లినిక్ కేంద్రాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో రాజిరెడ్డి సంఘ డైరెక్టర్లు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి ప్రభుత్వ విప్ ఆది నివాళి

**సూర్య, వేములవాడ**



ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్ గాంధీభవన్లో చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి ఘన నివాళి అర్పించారని పేర్కొన్నారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్గా వెలుమల స్వరూపతిరుపతిరెడ్డి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా వెలుమల స్వరూపతిరుపతిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్గా వెలుమల స్వరూప,వైస్ చైర్మన్గా నేరెళ్ల నరసయ్య, డైరెక్టర్లుగా నక్క నరసయ్య, పొన్నాల పరశురాములు, ఎట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనుముల శైలజ,కల్లేపల్లి తిరుపతిరెడ్డి,గుగ్గిళ్ళ రాములు,దుబాల వెంకటేశం,గంగు కొండయ్య, మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్,ఆరేపల్లి బాలచందర్,చేపూరి శ్రీనివాస్,ఆడెపు జగన్నాథం లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన వెలుమల స్వరూప తిరుపతి రెడ్డిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత, పార్టీ నాయకులు నలినీకాంత్, కోడం అమర్, దూడమ్ శ్రీనివాస్, బూట్ల మోహన్, తౌటు అరుణ తదితరులు చైర్మన్గా నియమితులైన వెలుమల స్వరూపకు అభినందనలు తెలియజేశారు.

## పిఏసిఎస్ సహకార సంఘం మహాజన సభ

### - కేడీసీసీబీచెర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య, గంభీరావుపేట**




విత్తనాలు ఎరువులు పెట్రోల్ బంకుల వ్యాపారాల ద్వారా సంఘం ఆర్థికాభివృద్ధి సాధిస్తుందని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పేర్కొన్నారు. గంభీరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మహాజనసభ శనివారంనిర్వహించారు. మండల సంఘం పరిధిలో 3874 మంది సభ్యులు ఉన్నారని రూ.2కోట్ల 27లక్షల వాటాధనం ఉందన్నారు. అధికారులు ఇప్పటివరకు 96 శాతం వసూలు జరిగిందని, రానున్న రోజుల్లో 100 శాతం వసూళ్లు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరవేని నారాయణరావు సింగల్ విండో వైస్ చైర్మన్ రామానుజ గౌడ్ డైరెక్టర్లు ఎల్లవ్వ కృష్ణారెడ్డి రాజేశ్వరరావు అంజిరెడ్డి మురళి నరసయ్య రమణ భీమ్లా దేవా రెడ్డి రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సీఈవో రాజిరెడ్డి మేనేజర్ సత్యం రావు పలువురు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నివారణపై అవగాహన

### - జిల్లా అధికారి దండుబోయిన శ్రీనివాస్

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్, తడగొండ సబ్ సెంటర్ లో టీబీ నివారణ పై శనివారం ఆరోగ్య సిబ్బందికి టిబి అలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రోగ్రామ్ జిల్లా అధికారి దండుబోయిన శ్రీనివాస్ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అధిక సంఖ్యలో కేసులు మన ఇండియాలోనే నమోదు అవుతున్నాయని, దీని ద్వారా మరణాల సంఖ్య కూడా అధికంగా ఉన్నవని . టీబీ అనే మహమ్మారిని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఐదు జిల్లాలను ఎంపిక చేసిందని అందులో సిరిసిల్ల జిల్లా కూడా ఒకటని అన్నారు. అయితే టీబీ బారిన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టీబీ చాంపియన్గా గుర్తించి వారికి శిక్షణ నిర్వహించి వారి ద్వారా వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .రేణుక ,సూపర్వైజర్స్ శశి కుమార్, హేమలత, ఏఎన్ఎం ఉషాదేవి, శ్యామల వసంత, సరిత, మంజుల, వరలక్ష్మి , ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఎంపిక

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల డివిజన్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి శనివారం రోజున ఇంటర్వ్యూలు నిర్వహించారు. 58 రేషన్ డీలర్లకు గాను ఆర్డిఓ సమక్షంలో ఇంటర్వ్యూ జరిగాయి. సిరిసిల్ల నియోజకవర్గంలోని ఇల్లంతకుంట,గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట,వీర్నపల్లి,ముస్తాబాద్,సిరిసిల్ల పట్టణంకు సంబంధించిన 58 రేషన్ దుకాణాలకు సంబంధించిన అభ్యర్థులు ఎంపిక కోసం మూడు రోజుల క్రితం వ్రాత పరీక్షలు నిర్వహించగా అందులో అర్హత సాధించిన అభ్యర్థు లతో శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. డివిజన్ వ్యాప్తంగా 58 రేషన్ దుకాణాల గాను 83 మంది దరఖాస్తు చేసుకోగా 769 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో ఆరు రేషన్ దుకాణాలకు అప్లికేషన్లు రాలేదు. ఆర్డీవో సమక్షంలో 58 మంది రేషన్ దుకాణాల ఏజెంట్లను నిన్నటి రోజున ఇంటర్వ్యూ నిర్వహించి ఎన్నుక్కున్నారు.ఇదిలా ఉండగా 58కి సంబంధించిన రేషన్ దుకాణాలు పూర్తిస్థా యిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తల సమీప బంధువుల ఇచ్చారని ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులు ఆరోపించారు.

## వికాస్ విద్యార్థుల హంగామా

**సూర్య, సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం వికాస్ డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ పార్టీ స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిల్ మహాజన్ మాట్లాడుతూ విద్యార్థులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ఎలా ప్రిపేర్ అవ్వాలి,షి టీం సేవలను ఎలా ఉపయోగించు కోవాలి,డ్రగ్స్ బారిన పడకూడదు,ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ వాట్సప్ కూ దూరంగా ఉండండి,10 సంవత్సరాలు కష్టపడితే మీ జీవితం ఉన్నతంగా ఉంటుంది అని,బాలికల పట్ల,మహిళల పట్ల గౌరవంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. తదనంతరం విద్యార్థులు పాటలు,డాన్స్ ప్రోగ్రాం నిర్వహించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ గుగ్గిల్ల జగన్ గౌడ్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ఏసిపి.. సీఐ లకు సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

## - శాంతి ర్యాలీలు..సదస్సులు సమసమాజ నిర్మాణానికి మార్గ నిర్దేశం కావాలి

## - కరీంనగర్ పట్టణ ఏసిపి గోపతి నరేందర్ సందేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వివిధ సందర్భాలలో నిర్వహించే మిలాదున్నబి ఆధ్యాత్మిక సదస్సులు, శాంతి ర్యాలీలు ఆదర్శవంతమైన సమ సమాజ నిర్మాణానికి మార్గ నిర్దేశకత్వం కావాలని, సామాన్య ప్రజలు అసహనానికి లోను కాకుండా, అసౌకర్యానికి గురి కాకుండా, మంచికి మార్గం వేసే విధంగా సంకేతాలు వెళ్లాలని కరీంనగర్ నగర ఏసిపి గోపతి నరేందర్ అన్నారు. శనివారం సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలిసి ఏసీపీ నరేందర్ కు, వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్, టూటౌన్ విజయ్ కుమార్, మహిళ టౌన్ శ్రీలత, వన్ టౌన్ ఎస్సై చంద్రశేఖర్ లకు పుష్పగుచ్ఛం అందించి,




శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. పోలీసు శాఖ ఇచ్చిన గడువు ప్రకారం, సరైన సమయానికి, పోలీసులు సూచనలు పాటిస్తూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా మిలాదున్నబి జల్సా, నాత్, దరూద్ కి మహిఫీల్, ఖసీదా బుర్దా షరీఫ్ సదస్సులు నిర్వహించి ఆదర్శంగా నిలిచిన సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రినీ, ఏసిపి నరేందర్ శాలువాతో ప్రతిగా సన్మానించారు. సమాజానికి మంచిని పంచే వారు, శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించే వాళ్లు ప్రభుత్వం దృష్టిలో, అధికారుల దృష్టిలో చిరస్థాయిగా గుర్తుండి పోతారని చెప్పారు. ఇలాంటి వారికి పోలీసు శాఖ ఎప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా సలాహుద్దీన్ మిస్బాహి, సులేమాన్ మన్సూర్ తవక్కలి, యూసుఫోద్దీన్ ఖాద్రి రియాజ్, అబ్బాస్ హుస్సేన్, హాబీబ్ ఖాద్రి, హాఫిజ్ ఖాజా బాబా, ఆయుబ్ ఖాన్, యూసుఫ్ బేగ్, సోహైల్ రజ్వి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకం కింద నియామక పత్రాలు అందించిన మేయర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పుట్టుక నుండి చనిపోయే వరకు ప్రతి మనిషికి మన్సిపల్ శాఖతో సంబంధం కలిగి ఉంటుందని అలాంటి సంస్థలో ఉద్యోగం లబించడం అదృష్టంగా బావించాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు కారుణ్య నియామకం కింద ఇద్దరు ఉద్యోగులకు మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఉప్పులేటి కొమురమ్మ, సంపత్ శ్యాం కుమార్ లకు ఆర్డర్ పత్రాలను అందించి మేయర్, కమీషనర్ సలహాలు, సూచనలు చేశారు. నగరపాలక సంస్థ లో ఇప్పటి వరకు



పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ లో కారుణ్య నియామకం కింద దాదాపు 40 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి... మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కిలిన నగరపాలక సంస్థ లో ఉద్యోగం చేయడం అంటే నేరుగా ప్రజలకు సేవలు అందించే అదృష్టం లబించినట్లేనని అన్నారు. ఇలాంటి శాఖలో ఉద్యోగం లబించిన వారు భాద్యత యుతంగా పనిచేస్తూ... ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించి... ప్రజలకు సేవలందిస్తూ... మీ తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చేలా పని చేయాలని అన్నారు. ఎక్కడ అలసత్వం లేకుండ పారదర్శకంగా పని చేసి...లభించిన ఉద్యోగానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ పాల్గొన్నారు.

# ఎస్విజెసి కళాశాలలో సందడి చేసిన" రాంనగర్ బన్నీ" సినిమా యూనిట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అక్టోబర్ 4న విడుదల కాబోతోన్న "రామ్ నగర్ బన్నీ"సినిమా టీమ్ శనివారం వావిలాలపల్లి లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల( బాలికల) క్యాంపస్ ఎస్ వి జె సి లో సాయంత్రం హీరో, హీరోయిన్ లు సందడి చేశారు. ఈ సందర్భంగా సినిమాహీరో, హీరోయిన్, టీమ్ ఎస్విజెసి విద్యార్థిని విద్యార్థులతో సరదాగా కలిసి ముచ్చటించి తమ సినిమా లోని సన్నివేశాలను సరదాలను కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. ,ఇప్పటికే విడుదలైన సినిమా టీజర్ కి సాంగ్ కి మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందేనని చీఫ్ కోఆర్డినేటర్ నలుమాచు చంద్ర శేఖర్ తెలిపారు. ఎస్విజెసి కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ రాంనగర్ బన్నీ సినిమా యూనిట్ సభ్యులు మా ఎస్ వి జె సి విద్యా సంస్థలకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సినిమా 100 డేస్ ఫంక్షన్ కూడా కరీంనగర్లో చేసుకోవాలని ఆ విజయోత్సవ సంబరాల్లో అందరూ పాల్గొనాలని. తెలిపారు. సినిమా ప్రతి ఒక్కరు చూడాలని తెలిపారు.సినిమా టీమ్ హీరో చంద్రహాస్ దర్శకుడు శ్రీనివాస్ మహత్ ,నిర్మాత మలయజ ప్రభాకర్ , హీరోయిన్స్ విస్మయశ్రీ, రిచా జోషి , అంబికా వాణి, ఆర్టిస్ట్ ఈ టీవీ ప్రభాకర్ .హీరో ...ప్రముఖ ఈటీవీ నటుడు ప్రభాకర్ కొడుకు అన్న విషయాన్ని సందర్భంలో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్విజేసి విద్యాసంస్థల డైరెక్టర్ లు ఊట్కూరి మహిపాల్ రెడ్డి, కాంతాళ రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వెంకట వరప్రసాద్, వంగల సంతోష్ రెడ్డి, నలుమాచు రాణి చంద్రశేఖర్, రజిత, కృష్ణమూర్తి-కరుణ, పద్మ, శైలజ, పద్మారెడ్డి, సతీష్ ,చిత్ర యూనిట్ సభ్యులు హాయ్ తాత పాల్గొన్నారు.




# అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య మల్యాల..**



మండలంలోని ముత్యంపేట గ్రామం వరద కాలువ పక్కన అక్ర మంగా నిల్వ వుంచిన సుమారు 50క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పోలీసులు పట్టుకొనిమల్యాల సివిల్ సప్లయ్ గోదాముకుతరలించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిటి శ్రీనివాస్ ఎఫ్ ఐ స్వామి ఆర్ ఐ తిరుపతి కానిస్టేబుల్స్ ప్రసాద్ హైమద్ తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

## - కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల 09**

జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో, తహసిల్దారుల తో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో మండలంలోని ధరణి అప్లికేషన్ల పై, కోర్టు కేసులు, ఎండోమెంట్ వక్ఫ్ భూముల పై సమీక్ష సమావేశం నిర్వహించినారు. తహసీల్దార్ లు వారి పరిధిలో గల ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి సంబంధించిన భూముల సర్వే చేసి వారి హద్దులు చూపెట్టి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ధరణి కి సంబంధించిన అప్లికేషన్లపై త్వరితగతిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో క్రమం తప్పకుండా భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాల నిమిత్తం భూములను గుర్తించి జిల్లాలో అభివృద్ధికి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి , ఆర్డీవో లు , మధు సుధన్, శ్రీనివాస్, కలెక్టరేట్, ఏవో, హన్మంతు రావు, కలెక్టరేట్ , సూపర్డెంట్స్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంకష్టహర చతుర్థి పూజలు

**సూర్య కొత్తపల్లి**



సంకష్టహర చతుర్థి సందర్భంగా శనివారం కరీంనగర్ మండలం నగునూర్లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని లక్ష్మిగణపతికి ఘన పూజలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు వంగల లక్ష్మన్తోపాటుభక్తులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వర్ధంతి సందర్భంగా బైపాస్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు సారథ్యం వహించిన గొప్ప ఉద్యమ కారులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోరండ్ల రమేష్, అడిచెర్ల శ్రీనివాస్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు కళ్యాణం సత్యనారాయణ, వద్దకొండ వినయ్‌బీదన్నా సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్,ఇమ్రాన్,తిరుపతి,మూల జైపాల్, గంగుల దిలీప్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతీక

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**



వెనుకబడిన తరగతులు, తాడిత పీడితవర్గాల ఆత్మగౌరవానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతీక అని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బడుగు,బలహీనవర్గాల ఉద్ధరణకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసి కృషి మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశల్లో సాగించిన పోరాటాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక భూమిక పోషించారని ఆయన పేర్కొన్నారు. దళిత బహుజన, తెలంగాణ అస్థిత్వ ఉద్యమాలకు ఊపిరి పోసింది కూడా ఆయనేనని, ఆయనొక ఉద్యమ కెరటమని ఎమ్మెల్యే కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు పాటుపడాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనకు, బడుగుల అభ్యున్నతికి చేసిన కృషిని, ఆయన త్యాగాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తోందన్నారు. ఇటీవల హైండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా ఈ నెల 27న జరుగనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు సీఎస్ శాంతికుమారి కి ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూలు అందించిన జిల్లా కలెక్టర్

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ విజిట్ చేస్తూ విద్యార్థులకు షూలు బహుమతిగా అందించారు. ఇందుకుగాను విద్యార్థులు విద్యార్థుల తల్లిదం డ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## - ఆర్డీవో మధుసూదన్

**సూర్య జగిత్యాల**

వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్లను ,కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు.విచారణల్లో రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఒరుగంటి మల్లవ్వ తన కుమారులు పోషించడం లేదనే ఫిర్యాదు పై విచారణ జరిపి ఇద్దరు కుమారులు, చనిపోయిన కుమారుని భార్య అయిన కోడలు కలిసి ప్రతి నెలా రూ.10 వేలు చెల్లిస్తూ వైద్య ఖర్చులు సమానంగా చూసుకోవాలని తీర్పు నిచ్చారు.కొడిమ్యాల



మండలం రామకిష్టపూర్ కుందనపల్లి మల్లారెడ్డి తన కుమారుని నుంచి పోషణ ఖర్చులు ఇప్పించాలని, బీర్పూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన తోట భూమ రాజం కుమారుల నుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో అవ్వద్దని కొడుకులు,కోడళ్లను విచారించారు. ఈ మేరకు భాదితుల కొడుకులు, కోడళ్లను, ఆర్డీవో విచారించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లాకమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపించారు.ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కోడళ్ల,కూతుర్ల వాంగ్మూలం లను , సాక్ష్యాధారాలు పరిశీలించారు.అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆదేశించారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్,,కమిటీ ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకులు నర్మద, పద్మజ,ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య, తదితరులున్నారు.

## ఆరోగ్యలక్ష్మి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

### - ఐసిడిఎస్ సిడిపిఓ మమత

**సూర్య జగిత్యాల టౌన్**



అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం ద్వారా గర్భవతులకు ఒక పూట పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని దీనిని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. పోషణ మాసం సందర్భంగా శనివారం ప్రాజెక్టు పరిధిలోని జగిత్యాల అర్బన్, రూరల్, రాయికల్, మేడిపల్లి మండలాలలోని అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో గర్భవతుల ఆహారము, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత తల్లులు,గర్భవతులు బాలింతలు పిల్లలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**సూర్య జగిత్యాల**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంగడి బజార్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం మొట్ట మొదటిసారిగా మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, బొల్లం విజయ్,పి.సి.హన్మంత్ రెడ్డి,సతీష్ రాజు,మానాల కిషన్,ఫూటూరి గౌరీ శంకర్,పుప్పాల నర్సింగా రావు, దేవేందర్ రావు, నారాయణ, కరుణ, విజయ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల నుపరిశుభ్రంగా ఉంచుదాం

## సీజన్ వ్యాధులను తరిమికొడదాం

### -16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి

**సూర్య -కోరుట్ల**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు దాంసీజనల్ వ్యాధులను తరిమికొ దదామని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి వార్డు ప్రజలను కోరారు. శనివారం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా వార్డులోని మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను మున్సిపల్ సిబ్బంది చల్లారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, జవాన్ రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**సూర్య -కోరుట్ల**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం కోరుట్ల పట్టణంలోని 15వ వార్డు సినారే భవన్ హాజీపురాలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కౌన్సిలర్ ఆడెపు కమల మధు ప్రారంభించారు. ఈ శిభిరంలో 300 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్,ముజ్జు, దాసరి చంద్రశేఖర్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ కి నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ లో శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మున్సి పల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ కి తెలంగాణ గాంధీ స్వతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, కౌన్సిలర్స్, కాదాసు నవీన్, గుర్రం రాము, అల్లే గంగాసాగర్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, పద్మశాలి కుల సంఘ నాయకులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గల్ఫ్ జేఏసీ నాయకులు

**సూర్య - కోరుట్ల**



గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక జీవోను ఇటీవల విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్, గల్ఫ్ జెఎసి బృందం నాయకులు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లో శుక్రవారం రాత్రి సెక్రటేరియట్ లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బి.ఎం. వినోద్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ జెఏసి ప్రతినిధి బృందం నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావు, గుగ్గిళ్ల రవి గౌడ్, తోట ధర్మేందర్, మచ్చ మల్లికార్జున్, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, దువ్వాస రామకృష్ణ , పాల్గొన్నారు.

## తిప్పాయపల్లి లో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామం లో శనివారం మండల బిజెపి అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యం లో బిజెపి సభ్యత్వ నమోదు ను చేపట్టారు.గ్రామం లో ఇంటింటికీ తిరుగుతూ బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి స్థానిక ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకోవాలి అని దేశ రక్షణకు దేశ సేవ కోసం ధర్మం కోసం పాటు పడాలి అని కోరారు. స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ,కరీంనగర్ జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు సత్యనారాయణ రావు,కరీంనగర్ కార్పొరేటర్ గుగ్గిళ్ళ రమేష్, కొత్తపల్లి మాజీ ఎంపిపి వాసాల రమేష్, పెరుక శ్రావణ్,చెల్లా శ్రీనివాస్ రెడ్డి, కాయిత అంజయ్య,బొక్కెన అరుణ్ కుమార్, రఘుపతి రెడ్డి, బుచ్చిరాములు,ఐలపురం బాలరాజు,ఐలపురం రాహుల్, ల్యాగల మారుతి, విలాసాగరం కరుణాకర్, విలాసాగారం గంగమహేష్,శోభన్, అంజి, సాయిబాబా,గ్రామం లోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆట వస్తువుల పంపిణీ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామానికి చెందిన వీర గంగాధర్ ఎక్స్ ఎస్ఎంసి చైర్మన్ శనివారం మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల విద్యార్థులకు రూ.2000 విలువగల ఆట వస్తువులను పంపిణీ చేశారు. గతంలో ఎంపిటిసి చిన్న వెంకటి కూడా పిల్లలకు టై బెల్టు ఐడికార్డ్స్ ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ ఉపాధ్యాయుల బృందం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గల్ఫ్ బాధితుల సంక్షేమానికి ప్రభుత్వం జీవో విడుదల

### - గల్ఫ్ కార్మికుల హర్షం

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ ప్రజాప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జీఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఖతర్ ఎన్నారైలు. నాడు తెలంగాణలో సకల జనుల సమ్మె ,నేడు రేవంత్ పాలనలో సకల జనుల అభివృద్ధి సంక్షేమం చూస్తున్నాము. ఖతర్ ఎన్నారైలు గల్ఫ్ దేశం ఖతర్ లో కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎన్నారై మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించడం పట్ల అభినందన ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల వెంకటాపూర్ మహమ్మద్ నసీర్, ఖాజా నవాజ్, కొన్నపల్లి శ్రావణ్, జనగం రమేష్, రాహీల్ ఖాన్, గోవింద్ మలవత్, బిబెక్ ఖడ్గా మరియు రాజేందర్ లు పాల్గొన్నారు.

## గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### - కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు

**సూర్య కొత్తపల్లి**



ఈ సందర్భంగా గౌరవ పురపాలక సంఘం అధ్యక్షురాలు రుద్ర రాజు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నాటి భారత స్వతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ తో కలిసి పోరాడారు అదేవిధంగా తెలంగాణ ప్రాంతంకి జరుగుతున్న అన్యాయంపై ఎదిరించి నాటి సాయుధ పోరాటం నుండి తెలంగాణ తొలి మలిదశ ఉద్యమలలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ నుండి కెసిఆర్ కి అలాగే ఎంతో మంది ఉద్యమకారులకు సహాయ సహకారాలు అందించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు మరియు అధ్యక్ష కార్యదర్శులు పట్టణ కార్యదర్శులు పట్టణ అధ్యక్షులు యువజన అధ్యక్షుడు మరియు ఇతర కుల బాంధవులు అందరూ పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేస్తూ పూలమాలలతో వారికి ఘన నివాళులర్పించారు.

## బహుజనుల దార్శనికుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొండా లక్ష్మణ్ బాపూజీ అణగారిన వర్గాలకు భీష్మ పితామహుడని, బలహీన వర్గాలకు బాపూజీ ఆశా జ్యోతి లాగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొని యాడారు. శనివారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసలల్లిలపు రమేష్, మాజీ ఎంపీపీ వాసల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, దండు కొమురయ్య, ఎడమ సత్యనా రాయణ రెడ్డి, వంగలపవన్, ప్రవీణ్ , అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్ , మాసం గణేష్ , కైలాస నవీన్, రాజు , సంతోష్ , లతోపాటు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , నాయకురాలు వరాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు పరామర్శ

**సూర్య గంభీరావుపేట**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త బరిగేల కిషన్ కుటుంబాన్ని కెడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు పరామర్శించారు.కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అధైర్య పడొద్దని అండగా ఉంటామని అన్నారు. వీరి వెంట సెస్ డైరెక్టర్ నారాయణరావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ నాయకులు దయాకర్ రావు వెంకట్ యాదవ్ కూర సురేష్ అబిలాష్ ధనరాజ్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతోనే రక్తహీనత నియంత్రణ

**- అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం - జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

**సూర్య పెగడపల్లి**

మహిళల్లో సమతుల్య ఆహారంతోనే రక్తహీనతను నియంత్రించవచ్చని జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం ఉంటేనే కుటుంబం ఆరోగ్యం గా ఉంటుందని, ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళలకు పౌష్టికారాన్ని అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కిశోర బాలికలకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా రక్తహీనతను



నియంత్రించవచ్చని, సెప్టెంబర్ మాసంలో నిర్వహించే ఈ పోషణ మాసం ముఖ్య ఉద్దేశం మహిళలకు, గర్భిణులకు, బాలికలకు, పౌష్టికాహారపు పోషక విలువలు తెలియజేసి పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రతి కుటుంబంలో పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని, ఇంటి ఆవరణలో కూరగాయల వ్యర్థాల సేంద్రియేరు వాడుతూ కూరగాయలు ఆకుకూరలు పెంచాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ మహేందర్ , సిడిపిఓ వీరలక్ష్మి, ఏపీఎం సమత, సి హెచ్ ఓ మహేందర్ రెడ్డి, సూపర్వైజర్లు మహేశ్వరి, సుభద్ర, అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ భాషా దినోత్సవం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని జడ్పిహెచ్ఎస్ రాఘవపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి. హనుమంతు అధ్యక్షతన జీగురు రవీందర్ ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వివిధ భాషలు మాట్లాడే భారతదేశంలో అందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చే భాష హిందీ అని, హిందీ భాష నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,హిందీ భాష భారతీయులందరినీ కలిపే భాష అని చెప్పారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన విద్యార్థులు సూర్యచరణ్, హారిక, సాత్విక్, సంధ్య, శివ, విష్ణుతేజ్, పున్నం చందు, రామ్ చరణ్. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రమేష్, లక్ష్మీ ప్రసూన, రఫత్ సుల్తానా, శ్రీకర్, రాజు, మంజుల,మాల శ్రీ పాల్గొన్నారు.

## పట్టభద్రుల అభ్యున్నతి కై ఏర్పడ్డ టిజిఎఫ్ పోస్టర్, కండువా ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జగిత్యాల జిల్లా లోని ప్రముఖ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని డాక్టర్ సాయి కృష్ణ ప్రియా – డా., బండారి రాజ్ కుమార్ – తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ లోని ఆర్కే హాస్పిటల్స్ చైర్మన్ శనివారం రోజున కుటుంబ సమేతం గా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయా అర్చకులు హారతినిచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. దర్శనాంతరం దేవాలయ ఆవరణ లో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ ( టిజిఎఫ్ ) కండువా , పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రానున్న కరీంనగర్ , అదిలాబాద్ , నిజమాబాద్ , మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో పట్టభద్రులు ఐదు లక్షల పై చిలుకు ఓటర్లు గా తమ ఓటు హక్కు సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమయితున్నందున నమోదు చేసుకునేలా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో ఓటు హక్కు వినియోగిచేలా కృషి చేయుట టిజిఎఫ్ ప్రధాన ఉద్దేశ్యం. అంతేకాకుండా నిరుద్యోగ పట్టభద్రుల ఉపాధి కల్పన కొరకై పాలకుల దృష్టి కి తీస్కెల్లి పరిష్కారానికి కృషి చేయుట. ఈ సందర్భం గా మల్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకుల బృందాన్ని , జగిత్యాల లో గల ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ అధ్యాపక బృందాన్ని , ప్రముఖ ప్రయివేట్ హాస్పిటల్ యాజమాన్యాలను కలిశారు. ఈ కార్యక్రమం లో డా., గౌతమ్ , డా., సందీప్ , దొడ్ల దేవేందర్ , జగిత్యాల జిల్లా టిఎంకె జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు రమేష్ వంగల పటేల్ , అనిల్ , పెంచల శ్రీనివాస్ , దామోదర్ తదితరులు పాలొన్నారు.

## రైతులు సరైన నీటి యాజమాన్యాన్ని చేపట్టాలి

**- పి యు మేనేజర్ పల్లె సాయి ప్రకాష్ రెడ్డి**

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని సూరయ్య పల్లి గ్రామంలో భారత సుస్థిర యాజమాన్య పథకం (బి సి ఐ) పునరుత్పాదక వ్యవసాయ(ఆర్ ఎ) ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ పల్లె సాయి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పునరుత్పాదక వ్యవసాయం వల్ల రైతుల ఆరోగ్యంతో పాటుగా పర్యావరణ ఆరోగ్యం మెరుగవుతుందని, రైతులకు లాభాలు ఎన్నో చేకూరతాయని .రైతులు రసాయన ఎరువులు వాడేప్పుడు ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి,నీటిని పొదుపుగా వాడుకోవడం గూర్చి,అంతర పంటలు వేసుకోవడం వల్ల రైతులకు కలుగు ప్రయోజనాల పై తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు యుగేందర్, రాజశేఖర్, మధుకర్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## గుంజపడుగు గ్రామంలో కార్డన్ సెర్చ్

**సూర్య మంథని రూరల్**



రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ ఆదేశానుసారం మంథని మండలం గుంజపాడుగు గ్రామంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు,మంథని ఎస్సై డి రమేష్, రామగిరి ఎస్సై చంద్రకుమార్, ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో శనివారం మంథని సర్కిల్లోని పోలీస్ సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకోన్నారు. అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేశారు. గ్రామంలోని యువత గంజాయి,మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ,మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించారు.

## స్వచ్ఛత హి సేవ పై స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం

**- మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి**

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులతో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ – సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సూపర్ డెంట్ ఎన్ మనోహర్ స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పరిశుద్ధమైన, ఆరోగ్య వంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్మా గాంధీ కలను నిజం చేసి చూపించాలని ప్రజల్లో ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని పరిసరాలను. పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ వి.కే రవి , 1వ వార్డు కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి – పాపారావు, కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మరియు స్టాఫ్ పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐగా జె.శివకుమార్ బాధ్యతల స్వీకరణ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట పోలీసుస్టేషన్ సబ్ఇన్స్పెక్టర్గా జలగం శివకుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.వేకెన్సీ రిజర్వ్ సిరిసిల్ల నుండి ఎస్ ఐ శివకుమార్ గంభీరావుపేటకు రాగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రామ్మోహన్ తంగళ్లపల్లి పోలీసుస్టేషను కు బదిలీపై వెళ్ళానున్నారు.

## మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా...

**సూర్య మంథని రూరల్**

మంథనిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను,ముళ్ళ పొదలను తొలగించి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్.ఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులందరూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులలో శ్రామిక విలువను,నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి కోఆర్డినేటర్ కృష్ణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, మానస,బిందు మాధవి, సహజ,కృష్ణ బోధనేతర సిబ్బంది అశోక్, శ్రీనివాస్, ముజాహిద్,రాజు, దుర్గరాజు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## అభయహస్తం ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం పై సమావేశం ఏర్పాటు

**సూర్య మంథని**

అభయహస్తం మహాలక్ష్మి పథకం ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం పై వార్డు కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి ఏర్పాటు చేశారు.తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం రూ.500./- లకే యల్. పి.జి. సిలిండరును అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ షాపుల వారీగా వార్డు కౌన్సిలర్, వార్డు ఆఫీసర్లు మరియు మెప్మ ఆర్పిస్ సమక్షంలో ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం సోమవారం తేదీ 23-09-2024 నుండి కార్యక్రమము నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు.. ప్రస్తుతం రేషన్ షాపులు నెం.17,18, 19,20, 21,23,25,38, 42 వారు ప్రొసీడింగ్స్ అందజేస్తారని, మిగతా రేషన్ షాపులో వారికి తదుపరి సమాచారం అందిస్తామని, కావున లబ్ధిదారులు ప్రొసీడింగ్స్తీసుకోవాలన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషన్ అభియాన్ వారోత్సవం

**సూర్య కోనరావుపేట**




కోనరావుపేట మండలం కొలనూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ వారోత్సవాలు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ కనుకమ్మ హాజరై మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భవతులు బాలింతలు మీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని ,ప్రతినెలా పోషకాహారాన్ని తీసుకోవాలని రక్త హీనత కు మందులు పండ్లు డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి, గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## 6 తులాల బంగారు ఆభరణాలు చోరి

**సూర్య, చొప్పదండి**

మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన రాధా అనే మహిళ 6 తులాల బంగారాన్ని తీసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టడానికి రాగ చొప్పదండి యూనియన్ బ్యాంకు సమీపంలో ఆ బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు ఎస్ ఐ జి. అనూష తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం రాధ బ్యాంకు లో గోల్డ్ లోన్ తీసుకునేందుకు గాను రాగా మధ్యాహ్నం సమయంలో బంగారం ఉన్న ప్లాస్టిక్ కవర్ ను బ్యాంకులో పెట్టి పేపర్ జిరాక్స్ కోసం అని బయటకు వచ్చి జిరాక్స్ తీయించుకొని మళ్లీ బ్యాంకు కి వెళ్లి చూడగా తన ప్లాస్టిక్ కవర్లో ఉన్న రెండు తులాల మువ్వల హారం,మిగితావి 5 చైన్లు మొత్తం ఆరు తులాల బంగారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగలించినారని తెలిపింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే విద్యార్థుల బతుకులను ఆగం చేయడమేనా

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని,స్థానిక ప్రభుత్వ విప్పు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ



విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సిరిసిల్ల నేతన్న చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.జిల్లాకు దిక్కు దివాణా లేని పరిస్థితి నెలకొందని ఇందిరమ్మ రాజ్యం అంటే విద్యార్థుల బతుకులు ఆగం చేయడమేనా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్,జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు,విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్,టౌన్ సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్, రుద్రవేణి ధనుష్,శివ, మధు,వినయ్ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నియామకంపై దర్యాప్తు జరిపించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల డివిజన్లో రేషన్ డీలర్ల నియామకంలో జరిగిన అవకతవకలపై సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేపట్టాలని తంగళ్ళపల్లి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్ల మధు మాట్లాడుతూ సిరిసిల్ల డివిజన్లో 58 రేషన్ డీలర్లకు జరిగిన ఇంటర్వ్యూలో అవకతవకలు జరిగాయని ఇందులో కేకే మహేందర్ రెడ్డికి సంబంధించిన అనుచరులకు మాత్రమే డీలర్ షిప్ లు డబ్బులకు అమ్ముకున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సారంపల్లి మాజీ సర్పంచ్ రమేష్, గోడిసెలు ఎల్లయ్య,నక్క కొమురయ్య,శ్యాగ దేవేందర్,ఇమ్మనేని అమర్ రావు,గుండు ప్రేమ్ కుమార్,ఆత్మకూరి చంటి యాదవ్,ములిగే రాజ్ కుమార్,చెన్నమనేని రాజేశ్వరరావు,నల్లవెల్లి బాలకిషన్,నక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్ ప్రారంభించిన సింగిల్ విండో డైరెక్టర్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ముందు హైమాస్ లైటును ప్రారంభించిన సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి. ఇట్టి హైమాస్ లైటుకు సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,సింగిల్ విండో చైర్మన్ వెంకట రామారావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంభ లక్ష్మి రాజము, ఎల్లేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రామచంద్రం

**సూర్య ఓదెల**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఈ నూతన కమిటీలో 12 మంది డైరెక్టర్ లలో ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి రామచంద్రం కు డైరెక్టర్ గా చోటు కల్పించారు. గ్రామానికి చెందిన వ్యక్తికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవకాశం రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లూరి రామచంద్రం మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న తన సేవలను అధిష్టానం గుర్తించి తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే విజయ రమణారావు కు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో కాంట్రాక్టు కార్మికుల కళ్ళల్లో ఆనందం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో కాంట్రాక్టు కార్మికుల కళ్ళల్లో ఆనందం నెలకొందని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య అన్నారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి చరిత్రలో మొట్టమొదటిసారిగా దేశంలో కానీ విని ఎరుగని చరిత్రలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో సింగరేణిలో పని చేస్తున్నటువంటి 20 వేల పైచిలుకు కాంట్రాక్టు కార్మికులకు రూ.5000/- బోనస్ ప్రకటించడం పట్ల కార్మికులు పూర్తిస్థాయిలో వారి కుటుంబాలతో హర్షం వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. దీనికి కృషి చేసిన మినిమం వేజ్ బోర్డు అధ్యక్షుడు జనక్ ప్రసాద్‌కి కార్మికులు వారి కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, మాజీ సర్పంచ్ వేప చెట్టు రాజేష్, మాజీ ఎంపిటిసి కన్నూరి నర్సింగరావు , గ్రామ శాఖ అధ్యక్షుడు మైదం బుచ్చయ్య గారు సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ సిలిండర్ ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేత

**సూర్య, హుజురాబాద్**



సబ్సిడీ సిలిండర్ల ధ్రువపత్రాలను శనివారం హుజురాబాద్ పట్టణంలోని 7 వ వార్డులో లబ్ధిదారులకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరానికి మూడు సబ్సిడీ సిలిండర్లు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి అనసూయ, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**సూర్య, జమ్మికుంట రూరల్**



గర్భిణీ స్త్రీలు పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ సుగుణ అన్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో హుజురాబాద్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కోరపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హుజురాబాద్ ఐసిడిఎస్ సిడిపిఓ సుగుణ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతలతో పాటు అన్నప్రాసన, అక్షరాభ్యసత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు బిందు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, హైస్కూల్ ప్రిన్సిపల్ సమ్మయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసినటువంటి అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**సూర్య మంథని**

మంథని ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయుల సమావేశంలో ఎరుకుల ప్రవీణ్, కుడుదుల ఎంకన్న ఆర్ల నాగరాజు మాట్లాడుతూ శ్రీధర్ బాబు అంటే అభివృద్ధి సంక్షేమం అని రాష్ట్రానికి అనేక కంపెనీలు, పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధి కోసం మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు అని అన్నారు. వసూళ్లకు పాల్పడుతూ తప్పు చేసిన ఎంతటి వ్యక్తి ని అయిన ఉపేక్షించేది లేదు, చట్టం తనపని తాను చేస్తుంది అని శ్రీధర్ బాబు పేర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ నరసింగరావు, ఆజీమ్ ఖాన్,సాధుల శ్రీకాంత్,ఎరుకల సురేష్,పర్శవెన మోహన్ ,మంథని సురేష్,జనగామ సడవలి, పోరాండ్ల రంజిత్,ఎరుకల మోహన్ సాయి, ఆర్ల వికిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో బోర్వెల్ నిర్మించిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**

మండల కేంద్రంలోని చీకటి తోట శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు స్వంత నిధులతో బోర్ వెల్ నిర్మించారు. శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆలయం వద్ద బోర్వెల్‌ను ప్రారంభించి స్వంత నిధులతో బోర్వెల్ నిర్మించి ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- జడ్జి దుర్గం గణేష్**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, జనరల్ సెక్రెటరీ జోగుల రమేష్ , ఎజీపి ఆవుల లక్ష్మీరాజం, న్యాయవాదులు బాలకిషన్ ప్రసాద్, వోడ్నాల రవీందర్, సర్వోత్తమ్ రెడ్డి అవునూరి సత్యనారాయణ, బోయినీ భూమయ్య, దూడం ఆంజనేయులు, దాసరి సత్యనారాయణ, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, మల్యాల కరుణాకర్, వేపూరి తిరుపతి, శ్యాం సుందర్, చిలుక సతీష్, ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజ్ కుమార్

**సూర్య, మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని కరీంనగర్, అదిలాబాద్ నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ నెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ కుటుంబ సమేతంగా శనివారందర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరంతెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోర్స్ కండువాను, వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగాఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ తమ ఎంఎల్ సి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలోడా.సాయికృష్ణప్రియ Dr.గౌతమ్ Dr.సందీప్, దొడ్ల దేవేందర్, రమేష్ వంగల, పెంచల శ్రీనివాస్ దామోదర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## చిరుత పులి సంచారం భయాందోళనలో గ్రామ ప్రజలు

**సూర్య ముస్తాబాద్**




పోతుగల్ పరిధిలో గల వీర సముద్రం ప్రాంతములో చిరుత పాద ముద్రికలు ఉన్నట్టు అక్కడి రైతులు గుర్తించి ఎస్సైకు సమాచారం అందించారు.వెంటనే ఎస్సై గణేష్ అక్కడికి చేరుకొని చిరుత అడుగులు వున్న ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి రైతులకు,గ్రామస్తులకు,చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు చాలా అప్రమత్తంగా ఉండాలని సుచించారు.చిరుత పులి పాదా ముద్రికలను ఫారెస్ట్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.

## డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు అహర్నిశలు శ్రమించిన పోరాటయోధుడు, పద్మశాలీల ఆరాధ్య దైవం డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళాచక్రపాణి,పద్మశాలి జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య, పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షుడు మోర రవి,డాక్టర్ బాలయ్య,పద్మశాలి సంఘం మహిళా అధ్య క్షురాలు కాముని వనిత,గుజ్జె తార,దారుణం అరుణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,సీనియర్ నాయకుడు గూడూరు ప్రవీణ్,బొల్లి రామ్మోహన్, మ్యాన రవి,బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు రాగుల రాములు,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలో ప్రబలుతున్న విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం లోని అల్లిపూర్ పల్లె దవాఖానను శనివారం ఆయన పరిశీలించి,రికార్డులు,మందులు తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సత్యనారాయణ, హెచ్ఈవో సాగర్ రావు,సూపర్వైజర్లు శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్ అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

**సూర్య, జమ్మికుంట**



తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం వెంటనే మంజూరు చేయాలని ఉద్యమకారుల ఫోరం పక్షాన ప్రభుత్వాన్ని కోరుతూ ఆర్డిఓకు వినతి పత్రం అందించారు ఈ సందర్భం గా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలం గాణ ఉద్యమకారులను గుర్తించ డానికి చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని నాయకులు తెలిపారు.అలాగే తెలంగాణ ఉద్యమ కారుకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షే మ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, తెలంగాణ ఉద్య మకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమె ంట్ కన్వీనర్ ఎక్కటి సంజీవరెడ్డి, తెలంగాణ ఉద్యవ ుకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు అరుకాల వీరేశ లింగం ఊకంటి మల్లాచారి, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు జవ్వా జి కుమార్(జే.కె), కొమ్ము అశోక్, అన్నం ప్రవీణ్, దబ్బుట రాజు, ఆకుల రాజేందర్, మల్లేష్, మూడెడ్ల కుమార్, కంది దిలీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజిగిరి శ్రీకాంత్, మద్దూరి శంకరయ్య, వాసాల రామస్వామి, రాం చంద్రమౌళి, రజినికాంత్, ఎర్ర వెంకటేష్ పాల్గొన్నారు.

# కార్మికులకు లాభాల వాటా ప్రకటించినందుకు ఐఎన్టీయూసీ సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు లాభాల వాటా ప్రకటించినందుకు ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ మాట్లాడుతూ కార్మికుల సమిష్టి కృషి మరియు ప్రభుత్వ సహకారంతో సింగరేణి సంస్థ 2023-24 వ సంవత్సరానికి 70.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించినందుకు, రూ.37,500 కోట్ల టర్నోవర్ తో రూ.20038 కోట్ల నికర లాభాలు సాధించిందని, మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో 33 శాతం అంటే



రూ.796 కోట్లు కార్మికులకు చెల్లించనుందని అన్నారు. సగటున ఒక్క కార్మికునికి రూ.1,90,000/- చొప్పున రానున్నాయని, అంతేకాకుండా కాంట్రాక్టు కార్మికులకు ఒకరికి రూ.5000/- చొప్పున రానున్నాయని అన్నారు. దీనికి సహకరించిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డికి, సెంట్రల్ నాయకులు ధర్మపురి కి, ముఖ్య నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ఫిట్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు మంగయ్య, గిరవేణి కొమురయ్య, ఉయ్యాల కుమారస్వామి, సమ్మిరెడ్డి, మందల రమేష్, బండ సమ్మయ్య, యాకూబ్, అబ్దుల్ కాసిం, సత్తన్న, బుద్దె సదానందం, కిష్టయ్య, శ్రీనివాస్, రంజాబీ, మరియు పెద్ద ఎత్తున కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ డా.పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్పెయిన్ దేశంలోని బార్సిలోనా పట్టణంలో జరగనున్న 31 వ ఆల్టర్నేటివ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి జ్యూరీ సభ్యుడుగా కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ డా.పొన్నం రవిచంద్ర ఎంపికయ్యారు. ఈ ఏడాది నవంబర్ 14 నుండి 23 వ తేది వరకు జరగనున్న ఈ చిత్రోత్సవానికి స్పెయిన్ దేశం నుండి లౌర్డేశ్ ఫెక్సియా (Lourdes fexia), నార్వె దేశం నుండి విలియం సవేరేసేన్ (William sovrensen), ఇండియా నుండి పొన్నం రవిచంద్ర (Ponnam Ravichandra)లను జ్యూరీ సభ్యులుగా నియమిస్తూ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ జ్యూరీ కొఆర్డినేటర్ అట్లే హూననెస్ ఈసక్సేన్ (Atle Hunnes Isaksen) లేఖను పంపించారని ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ కార్యదర్శి బి.ఎస్. ఎస్. ప్రకాష్ రెడ్డి తెలిపారు. డా.పొన్నం రవిచంద్ర గతంలో నంది సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుడుగా, పోర్చుగల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యుడుగా పని చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ-చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకల కరపత్ర ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**




మూడు తరాల ఉద్యమనేత కుండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు,భూమికోసం భుక్తి కోసం వేట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను సిరిసిల్లాలో ఆవిష్కరించారు.సెప్టెంబర్ 26న చిట్యాల ఐలమ్మ,27న కొండా లక్ష్మణ బాపూజీ జయంతి వేడుకలు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తుండగా ముదిరించిన కరపత్రాలను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నేతలు ఆవిష్కరించారు. తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు ఈనెల 27న ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక లహరి గార్డెన్లో ఈ వేడుకలు జరగనున్నాయి. మరోవైపు వీరనారి చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకల్ని సెప్టెంబర్ 26న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మహనీయుల జయంతి వేడుకలకు పార్టీల కతీతంగా,కులాలకు అతీతంగా భారీగా తరలిరాచి విజయవంతం చేయాలని సభాధ్యక్షులు రాగుల రాములు,గౌరవ అతిథి గుంటి వేణులు పిలుపునిచ్చారు.ఈ కరపత్ర ఆవిష్కరణలో పవర్ లూం కార్మిక సంఘం నాయకుడు పంతం రవి, మాల మహానాడు జిల్లా నాయకుడు దోసెల చంద్రం,కార్మిక సంఘం నాయకుడు మీసం లక్ష్మణ్, దళిత నాయకులు బొడ్డు రాములు,మంగలి చంద్రమౌళి,ఎమ్మార్పీఎస్ నాయకుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తలారి రాణి

**సూర్య ముస్తాబాద్**



పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తలారిరాణి నీ, వైస్ చైర్మన్ గా వేలుముల రాంరెడ్డి నీ నియమించారు.చైర్మన్,వైస్ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆదర్శ గ్రామ పంచాయతీ గా ప్రకటించాలి.

**సూర్య ఓదెల**

ఓదెల గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీ గా ప్రకటించాలని మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి ప్రతిని ధుల బృందం శనివారం రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో పాటుగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ లను కలసి వినతి పత్రాలు అందించారు. సదాశయ పౌండేషన్ గత 16 సంవత్సరాలుగా అవయవ, శరీర, నేత్ర దానాలను సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ,పర్యావరణ పరిరక్షణ చెట్లు నాటే కార్యక్రమం, రక్తదాన శిబిరాలు, నిర్వహించి సమాజ హితం కోరి చేస్తున్న కృషిని గుర్తించాలని అలాగే గ్రామంలోని అందరిచే నేత్ర దానాలకు ఒప్పించి ప్రతి వ్యక్తి నేత్రదానం చేసే విధంగా పంచాయతీ తీర్మానం చేయడం ఆదర్శంగా తీసుకుని ఓదెల గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీ గా ప్రకటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మెరుగు భీష్మాచారి వెంట వెంకటేశ్వర్లు ,మెరుగు సారంగం ,కొండ్ర వేణు, క్యాతం మల్లేశం, నిఖిల్ తదితరులు ఉన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పాలన చూసి బిజెపిలో చేరండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.వెంకటరమణ**

**సూర్య సెంటినరీ కాలనీ**

ప్రధాని నరేంద్ర మోడీ పాలన చూసి ప్రతి ఒక్కరు బీజేపీలో చేరాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటరమణ అన్నారు. రామగిరి మండలం లో బిజెపి సభ్యత్వ నమోదు ను జిల్లా అధ్యక్షులు కాంతం వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామి దేశం గా చేయాలని అన్ని దేశాలతో సంబంధాలు ఏర్పరచుకొని భారతదేశం అవసరాలు కూడా మీకు ఉంటాయని అన్ని దేశాలు కూడా భారత్ వైపు చూసే విధంగా కష్టపడుతున్నారని, దేశంలోనే అవినీతి లేని ప్రధాని తన క్యాబినెట్ లో మంత్రులను కూడా అవినీతి లేకుండా చూసుకుంటూ దేశ భవిష్యత్తు కోసం బీజేపీ పార్టీలో సభ్యత్వం అందరూ తీసుకోవాలని అన్నారు. ప్రజలందరూ కూడా ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. రామగిరి మండలం లో 47 బూతులలో ప్రతి బూతుకు 200 మందిని సభ్యత్వం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ సభ్యత్వ సహాయ ఇంచార్జి మత్స్యగిరి రాము, రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, పిడుగు రాజు, వరలక్ష్మి, శివ, పొన్నం శివ, మహేష్, సందీప్, మోహన్, దొంతుల సురేష్, కమలాకర్, సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య చందుర్తి**



తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి బ్యాంకు మేనేజర్ అనుజ జోషి అన్నారు. శనివారం మండలంలోని మరిగడ్డ గ్రామంలో లోన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అన్ని రకాల రుణాలు తీసుకోవచ్చని వాటిపై అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు హబ్ మనేజర్ ఐలేష్, ప్రాసెసింగ్ ఆఫీసర్ భూక్య మోహన్ స్థానిక బ్యాంక్ క్యాషియర్ సంతోష్ రెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ అకౌంటెంట్ నీత పాల్గొన్నారు.

## పిఆర్సీ ని వెంటనే ప్రకటించాలి

**- టీఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జంగిటి రాజు**

**సూర్య కోనరావుపేట**



పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు. కోనరావుపేట్ మండలంలోని వివిధ పాఠశాల లో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని,ఆ లోపు పెండింగ్ డీఏ లను విడుదల చేయాలని,సీపీఎస్ ను రద్దుచేసి పాతపెన్షన్ ను అమలుచేయాలని, 317 జి ఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లా కి రప్పించే ఏర్పాట్లు చేయాలని , ఆయన డిమాండ్ చేశారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు,జిల్లా కోశాధికారి పరకాల రవీందర్ లు పాల్గొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఎం ఎస్ టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు గాలిపెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సెయింట్ జార్జ్ (CBSE) విద్యార్థి ప్రతిభ

**సూర్య కొత్తపల్లి**



ఈనెల 14 & 15వ తేదీల్లో కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరి గిన ఆల్ ఇండియా ఓపెన్ టు ఆల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ఏడవ తరగతి సేయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్(CBSE) విద్యార్థి ఎదుల్ల కృషిత్14 సంవత్సరాలలోపు బాలుర కుమితే విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్‌కు అర్హత ను సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్ పోటీల్లో సైతం అత్యద్భుతమైన పోరాట పటిమను కనబరిచి ప్రత్యర్థులను మట్టికరిపించి గ్రాండ్ ఛాంపియ న్షిప్‌ను కైవసం చేసుకున్నాడు. తన కరాటే గురువు ఇంద్ర సురభి పేరును నలు దిశలా వ్యాపింప చేశాడు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫా తిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి యొక్క తండ్రి గారైన ఎదుల్ల రాజశేఖర్ పెద్ద కుమారుడైన కృషిత్ తన యొక్క నిరంతర కృషితో దినది నాభివృద్ధి చెంది తన యొక్క ఫైటింగ్ స్కిల్స్‌ని ఇంకా అభివృద్ధి చేసుకోవాల ని, ఇతను భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.మరియు గోజుర్యు కరాటే రాష్ట్ర చీఫ్ ఇన్స్ట్రక్టర్ సురభి వేణు గోపాల్‌ని అభినందించారు.

## క్రితి శెట్టి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



సినీ నటి కృతి శెట్టి జన్మదిన సందర్భంగా కృతి శెట్టి ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు మెగా నరేష్ ఆధ్వర్యంలో నగరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రేకుర్తిలోని అందుల పాఠశాలలో అంద విద్యా ర్థులకు డ్రాయింగ్ షీట్స్, బెర్రీల్ షీట్స్, మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ స్ట్రీట్‌లోని ఆయుష్ బ్లడ్ బ్యాంక్‌లో సుమారు 20 మందితో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సంద ర్భంగా నరేష్ మాట్లాడుతూ అటు వంటి గొప్ప సినీనటీ, మంచి మనిషి కృతి శెట్టి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ భగవంతుని దీవెనలు ఎల్లవేళలా ఉండా లని క్రీత్తి శెట్టి ఫ్యాన్స్ టీమ్ కరీంనగర్ తరపున మరియు నా తరపున మనస్ఫూర్తిగా కోరుకుం టున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో హరి కృష్ణ, సాగర్, వరుణ్, నాగ రాజు, సాగర్ బాబు, చరణ్, పి అఖిల్,ఎస్ అఖిల్,స్వరాజ్, విశ్వాతేజ్, సిద్ధార్థ,ప్రవీణ్,సిద్దిక్ అలీ పాల్గొన్నారు.